# పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

16వ పేజీలో...







ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 15, జనవరి 2024

16 పేజీలు

# సంక్రాంతి సందడి



2 లో..

నేడు సంక్రాంతి, రేపు కనుమ

భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసులు, భోగి పండ్లతో సందడి

**కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:** భోగభాగ్యాల భోగి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.. సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా... సరదాలు తెచ్చిందే తుమ్మెదా అంటూ పల్లె సంస్కృతికి అద్దం పట్టేలా పండుగకు పల్లె జనం అర్థం చెప్పనున్నారు. సాధారణంగా పండుగలంటే ప్రతీ ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. అయితే సంక్రాంతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంది. చిన్నారుల నుంచి పెద్దవారి వరకు ఎంతో ఇష్టపడి చేసుకునే పండుగ సంక్రాంతి. ఈ పండుగ అంటే గుర్తుకు వచ్చేది రంగవల్లులు, గొబ్బెమ్మలు, భోగి పండ్లు, భోగి మంటలు, కోడిపందేలు.. డూడూ బసవన్నలు.. గాలిపటాలు, పిండి వంటలు, పంటలు పూర్తి అయి ఇంటికి వచ్చే ధాన్యపు రాశులు పండుగకు ముందు పది రోజుల ముందు నుంచే ఇళ్ల ముందు రకరకాల ముగ్గులతో అమ్మాయిలు ఒకరితో ఒకరు పోటీలు పడుతున్నారు. అందులో అందమైన గొబ్బెమ్మలను అలంకరిస్తారు. దీంతో పండుగ కళ ఉట్టిపడుతుంటుంది.

## వయసొచ్చాక పామాయిల్ గెలలు ఫెయిలయ్యాయి

వరి పొల ప్రభావం అధికంగా ఉంది

మామిడి తోట నీడ కూడా తోడయింది

నపుంసక లక్షణాలు వాస్తవమే

నారాయణపురం తోటల్లో శాస్త్రవేత్తల అధ్యయనం



16 లో..

## ఆత్మారాముని దేవాలయంలో శ్రీగోదాదేవి కళ్యాణం

8వ పేజీలో...




# డ్రోన్ దాడులను ఖండించండి

## -సీపీఐ (మావోయిస్టు) సౌత్ సబ్ జోనల్ బ్యూరో ప్రతినిధి సమత

**చర్ల, ప్రభాతవార్త :** సుక్మా - బీజాపూర్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో మెట్టగూడ, ఎర్రన్‌పల్లి, బొట్టెటాంగ్ గ్రామాలు, పొలాలు, బార్న్లు, అటవీ ప్రాంతాలలో డ్రోన్‌ల నుండి బాంబులు పడిపోయాయని, ఈ బాంబులను 4 నుండి 5 కిలో మీటర్ల మేర పడేశారని, జనవరి 13న సంక్రాంతి పండుగన బస్తర్‌లో గిరిజనులకు బ్లాక్ డే అని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సౌత్ సబ్ జోనల్ బ్యూరో ప్రతినిధి సమత ఆదివారం విడుదల చేసిన ఓ లేఖలో

2వ పేజీలో...

# సంక్రాంతి సందడి

(మొదటి పేజీ తరువాయి..)

ఇక పండుగ రోజు పెద్ద పెద్ద ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలు, ఇతర కాయగూరలు వేసి ప్రత్యేకంగా అలంకరించి వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకుంటాయి.

**- జిల్లా కేంద్రంలో భోగి వేడుకలు...**

మకరసంక్రాంతికి ముందు రోజు వచ్చే పండుగ భోగి. ఈ భోగి పండుగను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. చిన్నాపెద్దా అందరూ ఉత్సాహవంతంగా భోగి మంటలు వేశారు. ఇంట్లో వారంతా వేకువజామునే లేచి ఇంట్లో ఉన్న పుల్లలు, పాత సామాగ్రి, ఆవుపేడతో వేసిన పిడకలు మొదలైన వాటితో భోగి మంటలు వేశారు.దీంతో పాటు ప్రత్యేకంగా కొన్ని చోట్ల బొమ్మల కొలువులను కూడా ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. చంటిపిల్లలు ఉన్న వారు వారికి తలపై రేగిపండ్లు పోసి వాటిని అందరికీ పంచారు. దీనినే భోగి పండుగ అంటారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. వేకువ జామునే లేచి భోగిమంటలు వేసి పండుగను జరుపుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

**-నేడు సంక్రాంతి.. రేపు కనుమ**

సోమవారం నాడు జిల్లా వ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి పండుగను జరుపుకోనున్నారు. ఇంటిముందు ముగ్గులు వేసి తమ వాకిళ్లను అందంగా తీర్చిదిద్దనున్నారు.

ఇంటికి తోరణాలు కట్టి సేమియా పాయసం, గారెలు, బూరెలు మొదలైన పిండివంటలను ఆరగించి, ఇతరులకు కూడా పంచిపెట్టనున్నారు. కొత్త అల్లుళ్ల రాకతో ఈ పండుగ మరీ ప్రత్యేకతను సంతరించుకుంటుంది. పల్లెటూళ్లలో కోడిపందాలు జోరుగా నిర్వహించుకుంటున్నారు.

## డ్రోన్ దాడులను ఖండించండి

(మొదటి పేజీ తరువాయి..)

పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం ఛత్తీస్‌ఘడ్‌లో ఆర్ఎస్ఎస్ - బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ప్రజలపై అణచివేత తీవ్రమైందని, వేలాదిమంది పోలీసులను మొహరించి కొత్త క్యాంపులు నిర్మిస్తున్నారని, వందలాది బుల్డోజర్‌లు, ప్రోక్లీనర్‌లు, వాహనాలతో అడవిని ధ్వంసం చేసి క్యాంపులు, క్యాంపుల కోసం కల్వర్ట్‌లు, రోడ్లు, టవర్‌లు నిర్మిస్తున్నాయని ఆరోపించారు. బీజాపూర్ జిల్లా



ముద్వేడి గ్రామంలో ఇటీవల జరిగిన కాల్పుల్లో కూడా ఆరు నెలల పాప చనిపోయిందని, గిరిజనులను జైల్లో పెట్టి చిత్రహింసలకు గురి చేస్తున్నారని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా ఇదంతా చేస్తున్నారని పేర్కొన్నారు.

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఖనిజ సంపద యొక్క స్టోర్‌హౌస్‌ను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు బీజేపీ ప్రభుత్వం పన్నాగం పడుతుందని ఆరోపించారు. ఛత్తీస్‌ఘడ్‌లోని గిరిజన ప్రజాప్రతినిధులు కూడా డ్రోన్ దాడులకు వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించాలని, దీనిపై విచారణ జరిపేందుకు ఉద్యమం చేపట్టాలని, ఈ పిరికిపంద చర్యలపై ప్రతి ఒక్కరు గళం విప్పి నిరసన తెలిపాలని పిలుపునిచ్చారు.

# పోటీతత్వమే అన్ని రంగాల్లో అవసరం

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా**

**సారపాక ప్రభాతవార్త:**

పోటీతత్వమే అన్ని రంగాల్లో అవసరమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ అన్నారు. సారపాక సుందరయ్య నగరంలో ఐద్వా మహిళా సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముగ్గురు పోటీలు ఘనంగా జరిగాయి. పోటీల్లో పాల్గొన్న మహిళలు ఫస్ట్ బహుమతి మిక్సి పోరితురి శ్యామల, సెంకడ్ బహుమతి రైస్ కుక్కర్ అనిత, తరుడు బహుమతి ఇస్త్రిరిపెట్టా మంజుల బహుమతులు సెలెక్ట్ చేసిన టీచర్స్ మాలతి నాగమణి, 30 మందికి పోటీల్లో పాల్గొన్న వారికి ట్రిప్లు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన



కార్యదర్శి రేపాకుల శ్రీనివాసు పాల్గొని సంక్రాంతి పండగలు అంటే మహిళలు ఎంతో గొప్ప కీర్తిని ఇచ్చే పండుగ అని అన్నారు. కొత్త పంటలు రైతులు పండించిన ధాన్యాఇన్న ఈరోజు పొంగళ్ళు గొబ్బెమ్మలు ఆటపాటలతో ఆడుకునే సంప్రదాయ పండగ సంక్రాంతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా స్థాయి కార్యదర్శి బాల నర్సారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు ఇంగువ రమేష్, రత్నారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు భూక్యా రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ ఐద్వా మహిళా సంఘం పాపినేని సరోజన, వ్యకస జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కే.అబిదా, నాగమణి, చందర్‌రావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ, ఐద్వాల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల సంబరాలు

*మునగాల, జనవరి 14 ప్రభాతవార్త*

ముగ్గులు సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని, మహిళలు వేసే రంగుల రంగవల్లి తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ఆనందదాయకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలకోవ గ్రామంలో దసరా, బతుకమ్మ ఉత్సవాలు, సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను జరపడం గ్రామంలో ఆనవాయితీగా ఎంతో ఉత్సాహంగా జరుపుతారన్నారు. మన సంస్కృతి ఉట్టిపడే విధంగా 750 మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొని జయప్రదం చేసినందుకు రాష్ట్ర మహిళా సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు అనంతు గురవయ్య, ఎస్‌కె సైదా, మండవ వెంకటాద్రి, కుంభజడ వెంకటకోటమ్మ, కొంపెల్లి లింగయ్య, సురభి వెంకటనారాయణ, పాతకొట్ల లింగయ్య, మండవ వెంకటరావమ్మ,



సురభి రేణుక, కందిబండ రమాదేవి, మండవ పార్వతమ్మ, బెల్లంకొండ మహేష్, శ్రవణం సతీష్, మండవ శంకర్, మండవ లింగయ్య, మహిళా సంఘం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ గ్రామశాఖ నాయకులు పాల్గొన్నారు.



## నేత్రానందపర్వంగా శ్రీగోదారంగనాయకుల కళ్యాణమహోత్సవం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆవరణంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవాల ముగింపు సందర్భంగా శ్రీగోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవాన్ని నేత్రనందపర్వంగా అర్చకస్వాములు నిర్వహించారు. ఉదయమే ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవ మూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి అర్చకస్వాములు కోటి శ్రీమన్నారాయణాచార్యులు, అమరవాది గోపాలాకృష్ణమార్యాలు కళ్యాణ తంతు ప్రారంబించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించి గోదా రంగ నాధుల గోత్ర ప్రవరలు వివరించారు. అనంతరం కన్యాధానం, సుముహూర్తానికి జిలకర బెల్లం సమర్పణ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వాచనం, మంగళహారతులతో ఈ కళ్యాణ మహోత్సవం పూర్తి అయ్యింది. ఈ కళ్యాణాన్ని అనేకమంది దంపతులు వీక్షించి తరించారు.

## ఘనంగా భోగి పండుగ వేడుకలు

*నడిగూడెం, జనవరి 14 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో భోగి పండుగ వేడుకలు ఘనంగా వైభవోపేతంగా జరుపుకున్నారు. వైష్ణవ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గోదాదేవి కళ్యాణంలో పాల్గొని కన్నులవిందుగా తిలకించారు. ఇళ్ల ముందు రంగులతో పెద్ద పెద్ద ముగ్గులను వేసి గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. వీధులన్నీ ముగ్గులతో నిండిపోయాయి. పిల్లలు పోటీలు పడి గాలిపటాలను ఎగురవేశారు. పిండి వంటలను చేసుకుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకున్నారు. భోగి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పిల్లలకు భోగి పళ్లు పోశారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం

*అనంతగిరి, జనవరి 14 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలోని రామాలయంలో గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భోగి పండుగను పురస్కరించుకుని గోదాదేవి రంగనాథస్వాముల కళ్యాణాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీని అని పురోహితులు సూర్యనారాయణ శర్మ భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చుండూరు మురళి రాణి, దాములూరి సత్యనారాయణ పార్వతి, పగిడి రామారావు, కొల్లు రంగారావు, శైలజ, రాధిక, ధనలక్ష్మి, రజని, భారతమ్మ, పగిడి లక్ష్మి, కొల్లు బేబి సంధ్య, అనసూర్యమ్మ, కల్పన, స్వరూప, నాగమ్మ, శశిరేఖ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నాయకుల విగ్రహాలకు పాలాభిషేకం

*అనంతగిరి, జనవరి 14 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు సహకారంతో జాతీయ నాయకులైన మహాత్మ గాంధీ, బాబూ జగ్జీవన్‌రామ్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు ఆదివారం పాలాభిషేకం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ నాయకుల త్యాగాలతోనే దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సిద్ధించి బానిస సంకెళ్ల నుండి విముక్తి లభించిందన్నారు. నేడు స్వేచ్ఛాయుత సమాజంలో జీవిసు ్తన్నామంటే ఆనాటి జాతీయ నాయకుల పట్టుదల, త్యాగమే కారణమని కొనియాడారు. జాతీయ నాయకుల విగ్రహాలకు పాలాభిషేకంతో పాటు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్రా రజిత, ఉపసర్పంచ్ స్రవంతి, గూడపూరి పున్నయ్య, గద్దె రామారావు, శెట్టి కుటుంబరావు, వల్లభనేని బ్రహ్మం, కొల్లు సుబ్బారావు, చిప్పల రాంబాబు, సాంబశివరావు, రామ్మూర్తి, సైదులు, వీరబాబు, గంటా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మకర సంక్రాంతి-సంక్రాంతి పండుగ విశిష్టత

## ఉత్సాహంగా మూడు రోజుల తెలుగు పండుగ

వైరా,జనవరి14,(ప్రభాతవార్త):
పల్లె ప్రజల ఆనందోత్సవాలతో మూడు రోజులపాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి ఇది. ధనుర్మాసంలో వస్తుంది. అన్ని



పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే సంక్రాంతి మాత్రం సూర్య గమనం ఆధారంగా జరుపుకుంటాం. సంక్రాంతి నాడు సూర్యుడు





దాకా ముగ్గులు వేస్తారు. ఆడవారు ముగ్గులు వేయడం ముగ్గులు పోటీలు జరుపుకోవడం చేస్తారు. చామంతి పువ్వులు వంటి చెల్లెలినియ్యవే మొగిలిపువంటి మొగుణ్ణి ఇయ్యవే అని పాటలు పాడుతూ అమ్మాయిలు గొబ్బెమ్మల చుట్టూ తిరుగుతూ సందడి చేసానతరు. పాడుకున్న పాట ప్రాచీన జానపదుల పాడుకున్న పాట నేటికి ఆ పాట సాంప్రదాయంగానే సాగుతూనే

కొలువులు పెడతారు. చిన్న పిల్లలకు రేగుపండ్లు పూలను తలపై పోస్తారు ఇలా చేయడాన్ని బోగి పండ్లు పోయడం అని అంటారు. ఇది రైతులలకు పంటలకు చేతికి వచ్చే సమయం కాబట్టి తమను భోగభాగ్యాలతో ఎప్పటికి ఇలాగే ఉంచమని కోరుకుంటూ ధాన్యం పాలు కలిపి వండిన నైవేద్యంతో పూజిస్తారు. రెండో రోజు మకర సంక్రాంతి క్రాంతి అనే పదానికి సంస్కృతంలో







దక్షిణాయనం పూరినత చేసుకొని ఉత్తరాయణలోకి ప్రవేశించిటప్పుడు ఈ పండుగను జరుపుకుంటాం అనగా మకరరాశి ఒక ప్రవేశించడం జరుగుతుంది. సంక్రాంతి ఉతనసవాలను కొందరరు నెల రోజులపాటు జరుపుకుంటారు. దక్షణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ పండుగ జరుపుకుంటారు. ఈ పండుగ మూడు రోజులను బోగి మకర సంక్రాంతి కనుమ అని పేర్లతో పిలుస్తుంటారు. ఈ రోజు గాలిపటాలు ఎగరవేయడం పందాలు కాయడం చేస్తారు. సంక్రాంతి రావడానికి నెలరోజులు ముందు నుంచి ముగ్గులు పెట్టడం గొబ్బెమ్మలతో అలంకరించడం చేస్తారు. కనుమ రోజు రథం ముగ్గులు వేసానతరు. ఆ ముగ్గు ఎవరు ఎంత పొడవుగా వేస్తారని పోటీలు పడి మరి వీధి చివరి

వస్తుంది. బంతిపూలు లేత పువ్వులతో సంక్రాంతి సాగి వచ్చింది. తెలుగు పల్లె నిద్ర లేచాయి వెలుగులో కనువిప్పు చేశాయంటూ సంక్రాంతి గురించి ప్రముఖ కవి దాశరధి అద్భుతమైన గీతం ఆలపించారు. ఈ పండుగ రోజు ధాన్యం వస్త్రాలు, నువ్వులు, దుంపలు అదృష్టం పొందుతారని వారు నమ్మకం మొదటి రోజు బోగి బోగి అనే పదం బుజ్ అనే సంస్పనకతి పదం నుండి వచ్చింది. ఆ రోజున తెల్లవారరుజామున బోగి మంటలు వేస్తారు. శీతాకాలంలో పేరుకున్న చెత్తను అగ్నిలో కాల్చి చేయడమే బోగి ఇలా చేయడం వలన దురదుష్టాలు తొలగిపోతాయని నమ్మకం. సంక్రాంతిలో నెలరోజుల నుండి చేసిన గొబ్బెమ్మలను పిడకలను చేసి బోగి మంటల్లో వేస్తారు. రంగురంగుల ముగ్గులు వేయడం పాలు పొంగించడం చేస్తారు. సాయంత్రం బొమ్మలు

ముందుకు జరగడం అని పిలుస్తుంటారు. అయ్యప్ప దీక్ష చేసేవారు 40 రోజుల తర్వాత కూడా ఈ రోజే దర్శించుకుంటారు. అయ్యప్పను మకర జ్యోతిని కూడా ఈ రోజే దర్శించుకుంటారు. అయ్యప్పను మకర జ్యోతిని కూడా ఈ రోజే దర్శించుకుంటారు. మూడో రోజు కనుమ ఇది సంక్రాంతి చివరి రోజు నెల రోజు సంక్రాంతి ఉతనసవాలు ఈ రోజుతో ముగుస్తాయి. ఈ రోజున పశువులను లక్ష్మీస్వరూపులుగా భావించి అందంగా అలంకరించి పూజిస్తారు. ఇలా చేయడం వలన ఇంట్లో సంపదలు వృద్ధిచెందుతాయని నమ్మకం. ఎద్దుల పందాలు కోడిపందాలు కూడా ఈరోజునే నిర్వహిస్తారు. సంక్రాంతిని సాగనింపడానికి ఈ రోజున రథం ముగ్గులు వేస్తారు. ఈ రోజుతో సంక్రాంతి ముగుస్తుంది.

# బిఆర్ఎస్ పార్టీ నుండి సిపిఐ పార్టీలోకి పది కుటుంబాలు చేరిక

కొణిజర్ల,జనవరి14,(ప్రభాతవార్త):
మండల పరిధిలో చిన్నగోపతి గ్రామంలో శనివారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ నుంచి సిపిఐ పార్టీలోకి 10 కుటుంబాలు వారు సిపిఐ మండల సమితి ఆధ్వరనయంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన అల్లూరి భద్రయ్య, బండారు నాగులు, కోలా ప్రకాశం, చల్లా లక్ష్మయ్య, తడికమళ్ళ నాగరాజు, తమ్మిశెట్టి ఉపేందర్‌తో పాటు పార్టీలో చేరిన వారికి సిపిఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్ సిపిఐ పార్టీ కండువలు కపినప పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దేరంగుల లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్, సిపిఐ జిల్లా నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బానోతు భరత్ పాల్గొన్నారు. ఈస ఒదర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన తొమ్మిది సంవత్సరాల పాలనలో నీళ్ళు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ప్రభుత్వంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఏమి పట్టించుకోకుండా సొంత ప్రయోజనాల కోసం ఎటువంటి అభివృద్ధి లేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను పట్టించుకోకుండా రాష్ట్రాన్ని



అప్పులకుప్పగా మార్చిన ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని నిరంతర ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఐ పార్టీకి ప్రజల్లో ఎప్పుడూ ఆదరణ అభిమానం ఎల్లప్పుడూ ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కంపసాటి వెంకన్న, గుణగంటి వెంకటలక్ష్మీనారాయణ, పాపగంటి సుదర్శన్, పొట్లపల్లి వెంకటేశ్వర్లు, పాపగంటి సంసోను, కొమ్ముగిరి మురళి, తుమ్మనబోయిన ముత్తయ్య, గుగులోతు శ్రీను, రాములు, కొరువీరు, బానోతు సోభన్‌బాబు, గొడ్డుగొర్ల శ్రీను, తెల్లూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యరాముని అక్షింతల వితరణ

మరిపెడ,జనవరి14,(ప్రభాతవార్త
మండలంలోని ఎల్లంపేట గ్రామంలో ఆదివారం శ్రీరామ నామస్మరణతో ఈ నెల 22న చేపట్టనున్నశ్రీరాముడి నూతన విగ్రహ ప్రతిష్టాపన నేపథ్యంలో చత్రపతి శివాజి యూత్ ఆధ్వర్యంలో అక్షింతలనుఇంటింటికి వితరణ చేశారు. శ్రీరాముని భజనలతో ఇంటింటికి తిరిగి అక్షింతలు వితరణ చేశారు.అయోధ్యరాముని విగ్రహ సమయంలో ప్రతి ఇంట్లో ఐదు దీపాలు వెలిగించి పూజా కార్యక్రమాలు నిర్వహించాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో హిందుపరిషత్ నాయకులు కుదురుపాక వేణు, అల్వాల రమేష్,చత్రపతి శివాజి, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## యాదవజాతి రాజకీయాలలో రాణించాలి



గార్ల, జనవరి14 ప్రభాతవార్త:
యాదవజాతి యువత విద్యా ఉపాధి ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో రాణించాలని తెలంగాణ యాదవ మహసభ రాష్ట్రఅధ్యక్షులు కూరాకుల నాగభూషణం యాదవ్ అన్నారు. సంఘం మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు అధ్యక్షతన ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని సంఘంనాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో బీసి కులాలలో అత్యధిక శాతం జనాభా యాదవులే ఉన్నారన్నారు. కలిసికట్టుగా నడుస్తు సంఘాన్ని చైతన్యం చేస్తు రాజకీయాల్లో ముందువరుసలో నిలబడి తమజాతికి గుర్తింపు తెస్తు రాజకీయాలను శాసించాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకు జిల్లా అద్యక్షులు మండల, గ్రామాల అద్యక్ష,నాయకులను సమన్వయం చేస్తు ముందువరుసలో నిలబడే విధంగా బాద్యతలు తీసుకోవాలని సూచించారు. జాలిని చైతన్యం చేయడంలో మానుకోటజిల్లా ముందు వరుసలో ఉండేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి తోట నరేష్‌యాదవ్, పట్టణ అద్యక్షులు పెరుగు వేణుయాదవ్, పట్టణ ప్రధాన కార్ధయర్శి పెద్దబోయిన రవియాదవ్, చిత్తారి ప్రవీణ్‌యాదవ్, తెల్లబోయిన కృష్ణయాదవ్, తదితరులున్నారు.

## విజయవంతమైన ముగ్గుల పోటీలు



గార్ల, జనవరి14 ప్రభాతవార్త
సంక్రాంతి పర్వదినం, సిపిఐ మాజీ మండల కార్యదర్శి ఎల్లంకి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్ధం మండల పరిధి రాంపురం గ్రామంలో సిపిఐపార్టి ఆద్వర్యంలో మహిళలకు ఆదివారం నిర్వహించిన ముగ్గులపోటీలు విజయవంతమైనాయి. ఎస్సై ఎన్.జీనత్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, ముఖ్య అతిధులగా పాల్గొని ముగ్గుల పోటీలను ప్రారంభించారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీ స్థానాలలో నిలిచిన నాగబోయిన సౌజన్య, మల్లోజు సాహితి, పసనూరి లోహిత,లకు మిక్సి, రైస్‌కుక్కర్, పప్పుకుక్కర్, లను ఎస్సై జీనత్‌కుమార్, పార్టి జిల్లా కార్యదర్శి బి.విజయసారథి,ల చేతుల మీదుగా అందించి అభినందించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు క్షణం తీరకలేని ఉరుకులు పరుగుల జీవితంలో పండుగలు వాటి విశిష్టత, సంస్కృతి సంప్రదాయాలు కనమరుగై పోతున్నాయని సూచించారు. సంస్కృతి, సంప్రదాయాలు గుర్తుఎరగాలని భవిష్యత్ తరాలకు అందించాలని, పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలు గుర్తుంచుకునేట్లు, మహిళలలో సృజనాత్మకతను వెలికితీయుటకు గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులతో ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మహిళా సమైక్య జిల్లా అద్యక్షురాలు నాదెండ్ల పద్మ, మండల కార్యదిర్శిని చిరుమర్తి వెంకటనర్సమ్మ, గ్రామ మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## కోడి పందాల స్థావరంపై పోలీసుల దాడులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దకమలాపురం గ్రామశివారులో ఆదివారం దుమ్ముగూడెం పోలీసులు కోడి పందాల స్థావరంపై దాడులు నిర్వహించారు. కమలాపురం గ్రామ శివారులో కోడి పందాలు ఆడుతున్నారనే సమాచారంతో దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు. పోలీసులను చూసి పందెం రాయుళ్ళు పరారవ్వగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.2వేల నగదు, రెండు మోటార్ సైకిళ్లు, రెండు కోడిపుంజులు, ఒక కోడి కత్తి స్వాధీన పరుచుకున్నారు. దీనిపై దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సోయం నవీన్‌కుమార్ మెమోరియల్ వాలీబాల్ పోటీలు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం అచ్యుతాపురం గ్రామంలో సోయం నవీన్‌కుమార్ మెమోరియల్ వాలీబాల్ పోటీలు ఆదివారం ప్రారంభం అయ్యాయి. అచ్యుతాపురం ఆదివాసీ యువత ఆదివాసీ మహిళా సంఘం ఆదివాసీ ఉద్యోగ సంఘం ఏటీఏ సహకారంతో చర్ల, దుమ్ముగూడెం మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు ఆ గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.జే.ప్రభాకర్ ఆదివారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి దాత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.జే.ప్రభాకర్ ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం కృష్ణవేణి, ఉపసర్పంచ్ బూటారి నాగమణి, ఏఎస్సీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, గ్రామపెద్దలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి మహిళా మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాద్రి మహిళా మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆదివారం ఘనంగా జరిగాయి. 35 మంది మహిళలు బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతిని గౌరవ అధ్యక్షురాలు డా.స్పందన ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌ను అందజేయగా, రెండవ బహుమతిని ఏ.విజయలక్ష్మి ప్రెస్టేజ్ కుక్కర్, మూడవ బహుమతిని ఎస్.అరుణ టీ కప్ సెట్, పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పోటీలను విజయవంతం చేసిన మహిళా మండలి అధ్యక్షురాలు నందూరి అనురాధ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జీ.పద్మ, ప్రసన్న, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



# రసవత్తరంగా యూసుఫ్ టోర్నీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మొదటి మ్యాచ్ ఫ్రెండ్స్, ఎలెవన్ బంజర జట్టు ముందుగా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగ, విరాట్ ఎలెవన్ రామవరం జట్టు టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కి దిగి తమ నిర్ణీత 10 ఓవర్లలో 74 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది. 75 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఫ్రెండ్స్ బంజర జట్టు తమ నిర్ణీత 10 ఓవర్లకు 7 వికెట్లు కోల్పోయి 63 పరుగులు చేసి పరాజయం సాధించింది. విరాట్ రామవరం జట్టు ఆటగాడు సురేష్ 13 బంతుల్లో 27 పరుగులు చేసి ఒక వికెట్ తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. ఇట్టి అవార్డుని గ్రామ యువ నాయకులు దుద్దుకురి రాజా ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అబ్దుల్ సలీం, కిషోర్, అనిల్, నాగరాజు చేతుల మీదుగా అందించారు. రెండవవ మ్యాచ్ ముందుగా టాస్ గెలిచిన ఎలెవన్ వారియర్స్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకొని తమ




నిర్ణీత 10 ఓవర్లలో 75 పరుగులు చేసి 8 వికెట్లు కోల్పోయింది. 76 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన స్కై ఎలెవన్ జట్టు తమ నిర్ణీత 10 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి కేవలం 7.4 ఓవర్లలో 81 పరుగులు చేసి విజయం సాధించారు. స్కై బూర్గంపహాడ్ జట్టు ఆటగాడు పండు 17 బంతుల్లో 29 పరుగుల చేసి ఒక వికెట్ తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. ఇట్టి అవార్డుని పాత్రికేయులు శ్రీనివాస్, కోట రమేష్, కమిటీ సభ్యులు అబ్దుల్ సలీం సారథి, నాగరాజు, కమిటీ సభ్యులు కలిసి అందజేశారు. 3వ మ్యాచ్ ముందుగా టాస్ ఓడిపోయి బ్యాటింగ్ చేసిన శ్రీరామ్ పాల్వంచ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 91 పరుగుల చేసి 9 వికెట్లు కోల్పోయింది. 92 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన తేజ ఎలెవన్ సారపాక జట్టు తమ నిర్ణీత 10 ఓవర్లకు గాను 4 వికెట్లు కోల్పోయి కేవలం 7.4 ఓవర్లలో 96 పరుగులు చేసి విజయం సాధించారు. తేజ ఏలెవన్ సారపాక జట్టు ఆటగాడు శ్రీరామ్ 13 బంతుల్లో 34 పరుగులు చేసి 2 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. ఇట్టి అవార్డుని టోర్నీ ముఖ్య సలహాదారులు సోహెల్ పాషా అనిల్ చేతుల మీదుగా అందించారు. సాయంత్రం జరిగిన నాలుగో మ్యాచ్‌లో సాధన ఎలెవన్ కొత్తగూడెం జట్టుపై ఫరీద్ ఎలెవన్ పాల్వంచ విజయం సాధించి బౌలింగ్‌లో హ్యాట్రిక్స్ వికెట్లు తీసి బ్యాటింగ్‌లో 31 పరుగులు చేసిన భరతు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. విజయం సాధించిన నాలుగు జట్లు విరాట్ రామవరం, స్కై లెవెల్ బూర్గంపహాడ్, తేజ సారపాక, ఫరీద్ పాల్వంచ జట్టు క్వాటర్ ఫైనల్‌కి చేరుకున్నాయి.

## గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే వెంకట్రావు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:
ఆదివారం భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, 172వ బూత్ ఇంచార్జ్ నాగరాజు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్‌రావు హాజరయ్యారు. ఈ ముగ్గుల్లో గెలుపొందిన వారికి బహుమతులను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రత్నం రమకాంత్‌ని, నాగరాజుని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సాయి కుమారి,పట్టణ యూత్ అధ్యక్షుడు గాడి విజయ్, ఉపాధ్యక్షుడు పుల్లగిరి నాగేంద్ర, కోశాధికారి మాచినేని భాను, సోషల్ మీడియా ఆవులూరి దుర్గాప్రసాద్, కాలనీ మహిళలు పాల్గొన్నారు.




## భూపాలపల్లి ఏఎంసీ పాలకవర్గం రద్దు

భూపాలపల్లి, జనవరి14, ప్రభాతవార్త
భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రస్తుత పాలకవర్గంను రద్దు చేస్తూ వ్యవసాయ మరియు సహకార శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. పోలుసాని లక్ష్మీనర్సింహారావు అధ్యక్షతన ప్రస్తుత పాలకవర్గంను రద్దు పరుస్తున్నట్లు ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. కొత్త పాలకవర్గం నియామకం జరిగేంతవరకు వరంగల్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పాలకుర్తి ప్రసాదరావు పర్సన్ ఇంచార్జీగా నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ఉత్తర్వులు జారీ చేయగా ఈనెల 13న పర్సనల్ ఇంచార్జీ బాధ్యతలు స్వీకరించారు.

## అయోధ్య రాముల వారి అక్షింతల పంపిణీ

రేగొండ, జనవరి 14, ప్రభాతవార్త
అయోధ్య రాముల వారి అక్షింతలను మండలంలోని దుంపిల్లపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా పంపిణీ చేశారు. ఆదివారం భోగి పండుగ కావడంతో అక్షింతల కార్యక్రమం గ్రామంలో ఎంతో ఆకర్షణీయంగా సాగింది. సర్పంచ్ విజయ్ టెంకాయ కొట్టి కార్యక్రమం ప్రారంభించగా గ్రామ ఉపసర్పంచ్ నీరటి రంజిత్ తలపై అక్షింతలు మోస్తూ ముందుకు సాగారు. గ్రామ పెద్దలు, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా హనుమాన్ భక్త మండలి వారు గ్రామస్థులకు అక్షింతలు పంపిణీ చేశారు. వార్డు సభ్యులు రమేష్, రమణయ్య, గ్రామ పెద్దలు రాజిరెడ్డి, రాజు, రవి, సంతోష్, శ్రీను, జంపయ్య, లింగయ్య, యువకులు వినీల్, ప్రశాంత్, సైలాని బాబా తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు అయోధ్య రాముల వారి అక్షింతలు పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
శ్రీరామ పూజిత అక్షింతలు ఇరవెండి గ్రామానికి చేరుకున్నాయి. ఆదివారం భోగి పర్వదిన సందర్భంగా మండలంలోని ఇరవెండి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంతాన వేణుగోపాల్ స్వామి ఆలయంలో శ్రీరామ స్పర్శ అక్షింతలకు స్వామివారి పాదములచెంత ఉంచి, ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, గ్రామంలో గల గడపగడపకు అక్షింతలు, కరపత్రాలు రాముని యొక్క ఆహ్వాన పత్రికలు, శ్రీరాముడు ఉన్న చిత్రపటమును ప్రతి ఇంటికి ఇవ్వడం ఆదివారం నుండి జరుగుతుంది. ఆ గ్రామములో గల సేవ తత్పరులు, ఆధ్యాత్మికవేత్త అయినటువంటి తాళ్లూరు పంచాక్షరయ్య ఇంటికి వెళ్లి అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతలు, కరపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈనెల 22న సోమవారం అయోధ్యలో శ్రీ బాల రామ విగ్రహ




ప్రాణ ప్రతిష్ఠ, ఆ కార్యక్రమంలో అన్ని టెలివిజన్‌లో లైవ్ వస్తుందని అందరూ ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు చూసి తరించాలని, అనంతరం అక్షింతలు పెద్దలు వారి తలపై వేసుకుని, పిల్లల అందరికీ ఆశీర్వదించాలని, అదే రోజు సాయంకాలం ఆరు గంటలకు ఐదు దీపాలు వెలిగించాలని, రెండు దీపాలు దేవుని మండపము వద్ద, రెండు దీపాలు గడప వద్ద, ఒక దీపం తులసి చెట్టు వద్ద పెట్టాలని, ప్రతి ఒక్క భక్తుడు తన ఇంటిపై కాషాయ రంగు జెండాను ఇంటిపై ఎగర వెయ్యాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరవెండి గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్స లక్ష్మీ, రామభక్తులు, కలశ ప్రముఖులు, అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు ఎం.వి.సుబ్రహ్మణ్యం, పి.నాగభూషణ్ శాస్త్రి, రాజశేఖర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


# హసన్ పర్తి వాకర్స్ ఆధ్వర్యంలో భోగి సంబరాలు

హసన్ పర్తి ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందు రోజు నిర్వహించుకునే భోగి పండుగ వేడుకలను హసన్‌పర్తి మండల కేంద్రంలో పెద్ద చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం ఉదయం వాకర్స్ సభ్యులందరూ చెరువు కట్టపై ఉన్న బతుకమ్మ బాండ్ వద్ద పెద్ద ఎత్తున భోగి మంటలను నిర్వహించుకుని ఒకరికొకరు భోగి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంక్రాంతి పండుగను కొత్త ధాన్యం ఇల్లు చేరడంతో రైతులందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరుగుతుందని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ తెలిపారు. సమాజంలో ఉన్న కొల్లబుద్ధిని, చెడుని భోగిమంటల్లో దహనం చేసి, మంచి మనసుతో కొత్త ఆలోచనలతో ఎదుటి వారికి





సహాయం చేయాలని గుణాన్ని నూతన సంవత్సరం కల్పించాలని ఆయన కోరాడు. సభ్యులందరూ నూతన ఉత్సాహంతో తమ తమ వ్యాపారాలను, ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని ఆరోగ్య పరిరక్షణకు కేటాయించి వాకింగ్, వ్యాయమం, యోగ, స్విమ్మింగ్, క్రీడలకు కేటాయించుకోవాల ని సూచించాడు. ఈ వేడుకల్లో మహిళ వాకర్స్ విజయ, జయప్రద, జ్యోతితో పాటు పావుశెట్టి వెంకటేశం, వెంకటస్వామి, కోడల మురళి, సతీష్, ప్రకాష్, రామరాజు, జగదీశ్వర్, సాంబయ్య, వేణు, బరుపటి సంపత్, ఎలక రాజు, సదానందం, కందుకూరి సంజీవ్, ఎండి.అహ్మద్, సదయ్య, గరిగె వెంకటేశ్వర్లు, శీలం వెంకటేశ్వర్లు, చిన్న స్వామి ు పాల్గొన్నారు.




## 9 క్రీడాకారులకు భాగం సేవా ఫౌండేషన్ చేయూత



బోనకల్, జనవరి 14, ప్రభాతవార్త

సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు, క్రికెట్ క్రీడారులకు భాగం సేవా ఫౌండేషన్ వారు చేయూతనిస్తున్నారు. భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్నారై భాగం రాకేష్ సోదరుడు భాగం రాజేష్ ఆదివారం క్రికెట్ క్రీడాకారులకు 6 షర్టులను అందజేశారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడల్లో పాల్గొనన్నున్న గోవిందాపురం (ఏ) క్రీడాకారులకు 15 టీ షర్టులను అందజేశారు. అంతేకాకుండా ముగ్గుల పోటీలకు భాగం సేవా ఫౌండేషన్ తరుపున నగదు బహుమతిని అందజేయనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు క్రీడాకారుల మధ్య స్నేహభావాన్ని పెంపొదిస్తాయన్నారు. చదువులలో రాణిస్తూ ఆర్థికంగా వెనుకబడిన యువతకు సేవా ఫౌండేషన్ చేయూతనందిస్తుందన్నారు. ఈ సేవ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయం. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న భాగం సేవా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను పలువురు అభినందిస్తున్నారు.

## రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ప్రభాతవార్త- సుబేదారి: హ న్మ కొం డ సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటి కేంద్రంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు రెడ్ క్రాస్ సొసైటి వారు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటి సభ్యులు వేణుగోపాల్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.





## సంక్రాంతిని పురస్కరించుకొని క్రీడలు

పర్వతగిరి, జనవరి 10, ప్రభాతవార్త




మండలంలోని వడ్లకొండ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాల్‌పురం కబడ్డీ మెంబర్స్‌కి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను కనకయ్య కబడ్డీ టీంను ప్రోత్సహించి టీ షర్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దారుఢ్యం, స్నేహసంబంధాలు మెరుగుపడుతాయని ఆయన అన్నారు.

## సౌభాగ్యానికి సంకేతం సంక్రాంతి

పరకాల- ప్రభాతవార్త: పండు వెన్నెలను నిండు జీవితాలతో కురిపించే సందడులే పండగలు. ప్రతీ దేశానికి పండుగలు ఉంటాయి. భారతదేశంలో ఉన్న పండుగలు విశిష్టమైనవి, విభిన్నమైనవి. అందుకే అవి విదేశాలకు సైతం మార్గదర్శకమయ్యాయి. ప్రతీ పండుగ ప్రాశస్త్యం కలిగి ఉండడమే భారతీయ సంస్కృతి ప్రత్యేకత. ప్రతి మనిషిలో ఉన్న ఆధ్యాత్మిక చైతన్యాన్ని వ్యక్తీకరింప చేయడానికి జీవన మాధుర్యాన్ని చవిచూడడానికి ఈ పండగలు ఎంతగానో దోహదపడుతాయి. అటువంటి హైందవ పండగలన్నింటిలో భోగి, సంక్రాంతి, కనుమ పండగలు ముఖ్యమైనవి. ప్రత్యక్ష దైవమైన సూర్యదేవుని దివ్యయాత్రకు సంబంధించిన పర్వదినమే సంక్రాంతి. సూర్యుడు ఆరు నెలలు ఉత్తరాభిముఖంగా, ఆరు నెలలు దోణిణాముఖంగా సంచరిస్తారు. వీటినే మనం ఉత్తరాయణం, దక్షిణాయనం అంటాము. సూర్యుడు ఒక్కొక్క నెల ఒక్కొక్క రాశిలోకి ప్రవేశిస్తాడు. ఈ లెక్కన ఏడాదికి 12 సంక్రాంతులు ఉన్న సూర్యుడు మకర సంక్రాంతిలోకి ప్రవేశించిన తరుణాన్ని మకర సంక్రాంతి అంటారు. దీనినే మనం సంక్రాంతి పండుగగా నెల రోజుల ముందే మొదలవుతుంది. భోగి రోజు తెల్లవారక ముందే లోకమంతా భోగి మంటలతో పండుగకు శ్రీకారం చుడుతుంది. భోగి మంటలు వెచ్చదనానికి కాకుండా జీవరాశులకు ఆయురారోగ్యాన్ని కలిగిస్తాయని ప్రాచీన సంప్రదాయాలు ఇప్పటికే చెబుతున్నాయి. భోగి రోజున మనలోని చెడును మంటల్లో కాల్చేయమని సందేశం కూడా ఉంది. తరువాత తలంటు పోసుకొని కొత్త బట్టలు ధరించి, పిండివంటలతో ఇరుగుపొరుగు, బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. సాయంత్రం చిన్న పిల్లలకు రేగిపళ్లు, శనగలు, చిల్లర పైసలు కలిపి భోగి పళ్ల పోస్తారు. వేకవజామునే లేచి వాకిళ్లలో కళ్లాపులు చల్లి రంగురంగులతో రంగవల్లికలు తీర్చిదిద్దుతారు. కన్నెపిల్లల గొబ్బెమ్మల పాటలు పాడినా, హరిదాసులు హరిలోరంగ హరి అన్న గ్రామీణ ప్రాంతాలకే చెల్లింది. పట్టణాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లోనే సంక్రాంతి పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారనేది. జగమెరిగిన సత్యం, ఇక మూడువ రోజు కనుమ పండుగ రైతులకు ప్రత్యేక పర్వదినం రైతులు సంవత్సరమంతా పడిన శ్రమ పంట రూపంలో చేతికివచ్చిన ధాన్య రాశులు నట్టింట నిలిచే రోజు పాడిని ప్రసాదించే గోమాతను పంటకు సాయమై నిలిచిన బసవన్నను పూజిస్తూ దేశం సకల సౌభాగ్యాలతో కళకళలాడాలని రైతులు కాంక్షిస్తారు.

## 16న భట్టి విక్రమార్కకు పౌరసన్మానం

బోనకల్, జనవరి 14, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఈనెల 16న పౌర సన్మానం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు తెలిపారు. 16న సాయంత్రం 5 గంటలకు మండల కేంద్రంలోని సాయిబాబా గుడి ఎదురుగా గల సభా ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, యువత, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పౌర సన్మాన కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

### టీబీసీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్

ప్రభాతవార్త-కరీమాబాద్: 16వ డివిజన్ ధర్మారంలోని తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు అంకం సత్యం, వెంకటేశ్వర్లు, శివ తదితరులున్నారు.

## బండి సంజయ్‌కు రావుపద్మస్వాగతం



ప్రభాతవార్త- బాలసముద్రం: హనుమకొండ జిల్లాకి విచ్చేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమాని ఎల్కతుర్తి వద్ద హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ స్వాగతం పలికారు. అనంతరం దామెర గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సోలంకరి రాజేశ్వర్‌వుని కలిసి తన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు సాయం అందించడంలో సంతృప్తి



మహబూబాబాద్,జనవరి14,ప్రభాతవార్త

అత్యవసర పరిస్థితిలో ఉన్న పేదలకు సాయం అందించి ఆదుకోవడంలో ఆత్మ సంతృప్తి ఉందని దళితహుండపరిషత్‌కార్యనిర్వాహక్ గొర్రె చిట్టిబాబు అన్నారు. భోగి,సంక్రాంతి పర్వదినం సందర్భంగా డిహెచ్‌పి ఆధ్వర్యంలో పేదలకుదుప్పట్లు పంపిణీ చేశారు. మనుషుల్లో స్వార్థం పెరిగి ప్రేమానురాగాలుదూరం అవుతున్నాయని, సంస్కృతి, సాంప్రదాయాలకు, నాగరికతకు కుటుంబ వ్యవస్థే మూలమన్నారు.రోజురోజుకుతగ్గిపోతున్న మానవీయ సంబంధాలను కాపాడేందుకు అట్టడుగు వర్గాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందింపజేస్తూడిహెచ్‌పి సామాజిక చైతన్య కార్యక్రమాల ద్వారా చేయూతనిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాగేంద్ర నాగేశ్వర్‌రావు, ఇరుకుల్ల లక్ష్మి, సుగుణ, పుచ్చకాయల ఉదయమ్మ, ఇనంపెల్లి సాయికుమార్, సేవ్యనాయక్, సాయిలమ్మ, ఉపేంద్రమ్మ, పాల్గొన్నారు.




## రైతులు సంతోషంగా సంక్రాంతిని జరుపుకోవాలి

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక, జనవరి 14, ప్రభాతవార్త



ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చిన సమయంలో తెలుగింట పెద్ద పండుగ సంక్రాంతి పర్వ దినాన్ని ప్రజలందరూ ముఖ్యంగా రైతులు సంతోష సంబరాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం గ్రామానికి చెందిన గట్ల నవీన్, సాహితి పుత్రిక లోక్షిత అన్న ప్రాసన వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రమించే రైతన్నల పంటలు ఇంటికొచ్చే సందర్భంలో వచ్చే ఈ పండుగ ఎంతో విశిష్టమైనదని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కర్షకులందరికీ లబ్ది చేకూరుస్తామని, ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కౌలు రైతులు సహా కూలీలు, అన్ని రకాల కార్మిక, శ్రామికులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులతో కలిసి చేసుకునే సంప్రదాయం ఎంతో మధురానుభూతిని కలిగిస్తుందని ఎమ్మెల్యే పాయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి వెంకటరెడ్డి, సంజీవరెడ్డి, ఉడుముల రవీందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సంతరించుకున్న సంక్రాంతి శోభ

- పిల్లలకు భోగిపండ్లు పోసిన పెద్దలు
- వాకిళ్లలో రంగురంగుల రంగవల్లులు

జూలూరుపాడు, జనవరి 14 - ప్రభాతవార్త:



జూలూరుపాడు మండలంలో ఎక్కడ చూసినా సంక్రాంతి పండుగ శోభ సంతరించుకుంది. భోగి పండుగను పురస్కరించుకొని వేకువ జామున భోగిమంటలు వేశారు. వాకిళ్లను రంగురంగుల రంగవల్లులతో అలంకరించారు. దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. గంగిరెద్దుల వాళ్లు ఇంటింటికీ తిరుగుతూ సందడి చేశారు. సాయంత్రం వేళ పిల్లలకు భోగి పండ్లు పోసి వేడుకలు జరుపుకున్నారు. బంధువులు, అల్లుళ్లు, ఆడబిడ్డలు రాకపోకలతో గ్రామాల్లో సందడి నెలకొంది. మండలంలోని జూలూరు పాడు, వెంగన్నపాలెం పడమటి నర్సాపురం, కాకర్ల, గుండెపుడి పాపకొల్లు తదితర గ్రామాల్లో భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కనుకుంట్ల కుమార్

కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:



జిల్లా ప్రజలకు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ కౌన్సిలర్ కనుకుంట్ల కుమార సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా పండుగను జరుపుకోవాలని, ఈ పండుగ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు, రైతులకు ఆయన భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

చండ్రుగొండ, జనవరి 14 - ప్రభాతవార్త:



చండ్రుగొండ మండలం సీతాయిగూడెం శివారు మూలమలుపు వద్ద ఆదివారం రాత్రి మోటారు సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి అదుపుతప్పి కింద పడి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామానికి చెందిన మహంకాళి చిన్నవెంకట్ (55) అనే వ్యక్తి ఆదివారం రాత్రి తన మిత్రుడు సీతాయిగూడెంలో దించేందుకు తన బైక్‌పై వెళ్లి తిరిగి అబ్బుగూడెం వెళ్తే క్రమంలో సీతయ్యగూడెం గ్రామం శివారు మూలమలుపు వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న మైలురాయిని ఢీకొనడంతో తలకు బలమైన గాయమై చిన్న వెంకటి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య మహంకాళి రాధ, ముగ్గురు సంతానం ఉన్నారు. పోలీసులకు సమాచారం తెలపడంతో అక్కడకు చేరుకున్న సీఐ శ్రీనివాస్ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా పండుగపూట ఇంటి యజమాని మృతి చెందడంతో వెంకటి ఇంటితో పాటు అబ్బుగూడెంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయి

బచ్చన్నపేట, జనవరి 14 ప్రభాతవార్త :



క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. ఆదివారం మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామంలో జంగిటి విద్యానాథ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఆట పాటలలో సహకరించాలని కోరారు. క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన ప్రథమ బహుమతి ఎ.నరేష్ రూ.5వేలు, ద్వితీయ బహుమతిని ఎ.సాయిరాం రూ.3వేలు అందచేశారు. గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు వద్ద అగ్ని ప్రమాదం

### చెప్పుల దుకాణం దగ్ధం

మల్యాల, ప్రభాత వార్త:

కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల మండల పరిధిలో గల కొండగట్టు దిగువ స్టేజీ వద్ద గల ఓ చెప్పుల దుకాణంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి సుమారు నాలుగు లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ ఘటనలో శంకర్ అనే వ్యక్తికి చెందిన దుకాణంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం వల్ల మంటలు వ్యాపించి అందులోని సుమారు నాలుగు లక్షల విలువైన చెప్పుల దుకాణం సామాగ్రి కాలిపోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అనుమానిస్తున్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ నియోజకవర్గ ప్రజలందరికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని అన్నారు. ఈసంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లోనూతన కాంతి తీసుకరావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా సకుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలుపుతూ ప్రతీ ఒక్కరికి కూడా సంక్రాంతి శుభాకాంక్షలను తెలియచేశారు.

## గంజాయికేసులో తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తి అరెస్టు

జనగామ టౌన్, జనవరి 14 ప్రభాతవార్త :



గత మూడు సంవత్సరాలుగా తప్పించుకుని తిరుగుతున్న గంజాయి సరఫరా చేసే వ్యక్తిని అరెస్టు చేసినట్లు జనగామ పోలీసులు తెలిపారు. ఆదివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ పట్టణంలోని గిర్నిగడ్డ ప్రాంతానికి చెందిన కోల సాయి శివ(22) అనే వ్యక్తి గత మూడు సంవత్సరాల క్రితం నమోదైన గంజాయికేసులో నిందితుడిగా ఉన్న సాయిశివ దొరకకుండా మూడు సంవత్సరాలుగా తప్పించుకుని తిరుగుతున్నట్లు తెలిపారు. కాగా, శనివారం జనగామ పోలీసులు జనగామ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు సాయిశివ పోలీసులను చూసి పారిపోతుండగా అతడిని పట్టుకొని విచారించగా నిందితుడు గంజాయి కేసులో నిందితుడిగా గుర్తించి ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## వైభవంగా శ్రీ గోదాదేవి కళ్యాణం

పాలకుర్తి, జనవరి 14 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలంలోని వల్మిడి సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరంగనాయక గోదాదేవి కళ్యాణోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి కళ్యాణాన్ని కనులారా తిలకించి తరించారు. కళ్యాణంలో పాల్గొన్న భక్తులతో ఆలయం సందడిగా మారింది. ఈసందర్భంగా భక్తులక మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈవో బి.లక్ష్మీప్రసన్న ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఉత్సాహవంతంగా ముగ్గుల పోటీలు

తరిగొప్పుల, జనవరి 14 ప్రభాతవార్త :

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామంలో కీ.శే.తాటివరలక్ష్మీ వెంకటయ్య జ్ఞాపకార్థం రెయిన్‌బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ దూదిమెట్ల నరేష్, గ్రామసర్పంచ్ వీరేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సాంప్రదాయాలను మరువకుండా ఇలాంటి పోటీలు నిర్వహించడంపట్ల సంతోషం వ్యక్తంచేశారు. సంక్రాంతి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలుపుతూ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అరుణ రమేష్, యూత్ అధ్యక్షుడు అంకం రాజు, వార్డుసభ్యులు తాటి శ్రీను, యాదగిరి, అంకం నవ్య, భోగం అనూప్, జొన్నగోని రవీందర్, హరిప్రసాద్, రాజేందర్, అక్తర్, సాంబరాజు, ప్రసాద్, రాజు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో భారత్‌న్యాయ జోడో యాత్ర సంఘీభావ ర్యాలీ

పాల్వంచ అర్బన్, జనవరి 14 - (ప్రభాతవార్త):




పాల్వంచ పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ భారత్‌న్యాయ జోడో యాత్రకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. పాల్వంచ బీసీఎం రోడ్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. ర్యాలీకి సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా సంఘీభావం ప్రకటించారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దేశంలో ఆర్థిక సమస్యలు,సామాజిక అసమానతలను నిర్మూలించి అందరికీ న్యాయం లభించాలనే దిశగా రాహుల్‌గాంధీ చేపట్టిన ఈ యాత్ర విజయవంతం కావాలని సంఘీభావంగా ఈ ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఏ జలీల్, ఐతా గంగాధర్, లోగాని మురళి, విజయ్, రాము నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు ఓలపల్లి రాంబాబు, కట్టా సోమయ్య, సాంబయ్య, బాబు, భార్గవ్, గౌస్, జావేద్‌లు పాల్గొన్నారు.

## పోకలగూడెంలో ఘనంగా మున్నూరుకాపుల సమ్మేళనం

చండ్రుగొండ, జనవరి 14 - (ప్రభాతవార్త):




మండలంలోని పోకలగూడెం గ్రామంలో ఆదివారం నాడు మున్నూరుకాపులు అందరూ కలిసి ఒక దగ్గరకు చేరుకొని మున్నూరు కాపుల అభ్యున్నతికి ఎలా కృషి చేయాలో కాపు పెద్దలందరూ యువతకు వివరించారు. ఆర్థిక తారతమ్యాలులేకుండా ఎవరికి కష్టం వచ్చినా, అందరి కష్టం లాగా పరిగణలోకి తీసుకొని సమస్యని తీర్చాలని సూచించారు. కుల అభివృద్ధి చెందాలంటే ఆర్థికంగానే కాకుండా రాజకీయంగా కూడా వృద్ధి చెందాలని, అందరూ ఒకే తాటిపై ఉండాలని కాపు పెద్దలు తెలియజేశారు. వన భోజనాలు చేసి మహిళలు, పిల్లలు, యువత ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు పెద్దలు గాదె రమణయ్య, చిట్టిశెట్టి చిన్న రామస్వామి, ఆదిమళ్ల లక్ష్మయ్య, గోపు చంద్రయ్య, చిట్టిశెట్టి పుల్లయ్యలకు సన్మానం చేశారు.

## డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ పెద్దన్నకుమార్

లక్ష్మీదేవిపల్లి, జనవరి 14 - (ప్రభాతవార్త):

మండలంలోని రేగళ్లపాడుతండా (పెద్దతండా) పంచాయతీ పరిధిలో ఉన్న ఉయ్యాలవాడ గ్రామంలో ఉన్న లక్ష్మీదేవిపల్లి మండలం డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ పెద్దన్నకుమారన విచ్చేసి ముగ్గుల పోటీలో విజేతలుగా నిలుచున్న వారికి బహుమతులు ప్రధానం చేసి పెద్దతండా, ఉయ్యాలబాడవ, యూత్‌కు వాలీబాల్ అందజేశారు. గుగ్గుల సుధ్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. సురేష్, సత్య, ధరావత్ వెంకన్న, విజయ్‌కుమార్, సైదులు, గోగుల ప్రవీణ్, కుంజ రాంబాబు, శెట్టిపల్లి నిర్మల, సునావత్ విజయ్‌కుమార్, గొగ్గెల ప్రవీణ్, కాంగ్రెస్ యువజన నాయకులు భూక్యా కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

కొత్తగూడెం, జనవరి 14 - (ప్రభాతవార్త):



జిల్లా ప్రజలకు పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ పండుగ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు, రైతులకు ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన త్రీటౌన్ సీఐ మురళి

కొత్తగూడెం, జనవరి 14 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలోని ప్రజలకు త్రీటౌన్ సీఐ మురళి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, భోగభాగ్యాల భోగితో పాటు సంబురాల సంక్రాంతి మీ జీవితాల్లో సంతోషాలు నింపాలని అన్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన వన్‌టౌన్ సీఐ కరుణాకర్

కొత్తగూడెం, జనవరి 14 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం వన్ టౌన్ పరిధిలోని ప్రజలకు వన్‌టౌన్ సీఐ కరుణాకర్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, సంబురంగా పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన టూటౌన్ సీఐ రమేష్‌కుమార్

కొత్తగూడెం, జనవరి 14 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం టూ టౌన్ పరిధిలోని ప్రజలకు టూ టౌన్ సీఐ రమేష్‌కుమార్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, ప్రజలు కుటుంబ సమేతంగా ఈ పండుగను జరుపుకోవాలని, భోగభాగ్యాల భోగితో పాటు సంబురాల సంక్రాంతి మీ జీవితాల్లో సంతోషాలు నింపాలని అన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

కొత్తగూడెం, జనవరి 14 - (ప్రభాతవార్త):



జిల్లా ప్రజలకు జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ పండుగ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులకు, రైతులకు ఆయన సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.




## రామాలయంలో గోదారంగస్వామి కల్యాణం

చుంచుపల్లి, జనవరి 14 - (ప్రభాతవార్త):



మండలంలోని గౌతంపూర్ కాలనీలో ఉన్న రామాలయంలో భోగి పండుగ సందర్భంగా శ్రీ గోదా రంగస్వామివారి కల్యాణాన్ని అర్చకులు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సంబంధించిన పనులు, ఆలయ కమిటీ అధికారులు భక్తులకు సకల సౌకర్యాలు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధ్యక్షుడు రవీందర్, గోపు కుమార్, వెంకటరమణలు పాల్గొన్నారు.

## భారత్‌జోడో న్యాయ్ యాత్ర విజయవంతం కావాలని కొత్వాల పూజలు

పాల్వంచ అర్బన్, జనవరి 14 - (ప్రభాతవార్త):



భారత ప్రధానిగా రాహుల్‌గాంధీని చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం నుంచి మార్చి 20వ తేదీ వరకు కాంగ్రెస్ పార్టీ అధినేత, ఎంపీ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో న్యాయ్ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ కార్యకర్తలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. జగన్నాతపురంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, సర్పంచ్ బానోత్ అనీత, ఐఎన్‌టీయూసీ కార్యదర్శి జలీల్, కొండం వెంకన్న, నందా నాయక్, బద్ది కిషోర్, బత్తుల వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, బాదార్ల జోషి, గంధం నరసింహారావు, మధు, ధర్మసోత్ ఉపేందర్, కొండం పుల్లయ్య, కలగట్ల నాగిరెడ్డి, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు

పాల్వంచ అర్బన్, జనవరి 14 - (ప్రభాతవార్త):

పాల్వంచ మున్సిపాలిటీ ఆఫీస్‌రోడ్‌లో ఉన్న గణేష్ సాయి కన్వెన్షన్ హాల్ సెంటర్ వద్ద భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్ మాట్లాడుతూ... భోగి మంటలు అంటే కేవలం చలిని మాత్రమే కాచుకోకుండా నలుగురు ఒక చోట చేరి వారి కష్టసుఖాలు అనినసర పంచుకోవడానికి కూడా అనువుగా ఇలాంటి సందర్భం ఉంటుందని అన్నారు. పూర్వీకులు అలానే మనకు పనికిరాని వస్తువులన్నీ భోగిమంటల్లో వేసి ఎలా దహనం చేస్తామో మనలో ఉన్న పనికిరాని ఆలోచనలు అన్ని కూడా అలా దహనం కావాలని కోరుకుంటూ ఈ భోగిమంటలను ఏర్పాటు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రాణి, నిరీశా, శిరీష, చలువాది రాజ్యలక్ష్మీ, రాజేష్, సాయి, సాయిలిఖిత్, అప్పమ్మ, సులోచన పాల్గొన్నారు.



# భక్తులతో కిటకిటలాడిన పెద్దమ్మగుడి

**- అమ్మవారికి వైభవంగా భోగిపండ్లతో అభిషేకం**

పాల్వంచ అర్బన్, జనవరి 14 - ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో ఈవో రజనికుమారీ ఆదేశాల మేరకు ఆదివారం భోగిపండుగను పురస్కరించుకొని అమ్మవారికి భోగిపండ్లతో అభిషేకాలు చేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది భోగిపండ్లతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన తర్వాత అమ్మవారికి భోగిపండ్లు అభిషేకించారు. పూజల అనంతరం భక్తులు అమ్మవారికి అభిషేకం చేసిన భోగిపండ్లను



వితరణ చేశారు. అమ్మవారిని దర్శించుకొని భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తానతరు. ఆలయ ప్రాంణంలో సందడిగా మారింది. అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవాల్సిన భక్తులు ఆదివారం పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల, పక్క జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. తమకు చల్లంగా



చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, జానకీరెడ్డి, బాలినేని నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ప్రధాన రోడ్లకు మరమ్మతు పనులు చేయాలి

**-పీఆర్, ఆర్అండ్బీ అధికారులతో పినపాక ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 14 :



పినపాక నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల మరమ్మతుల పనులు వెంటనే చేయాలని ప్రధానంగా పీఆర్, ఆర్అండ్బీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి పీఆర్, ఆర్అండ్బీ శాఖల ఈఈలతో ఫోన్‌లో మాట్లాడారు. భద్రాచలం-మణుగూరు, మణుగూరు-ఏటూరునాగారం ప్రధాన రహదారులతోపాటు పినపాక నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఎక్కడికక్కడ గోతులు ఏర్పడి వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్వరగా ప్రధాన రహదారులకు మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా మేడారం జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో మణుగూరు-ఏటూరునాగారం ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ పెరుగుతుందని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు. వర్షాలకు పలు చోట్ల రోడ్లు తీవ్రంగా దెబ్బతినడంతోపాటు అనేక చోట్ల రోడ్లు కొట్టుకుపోయాని ఆయన తెలిపారు.

## సంక్రాంతి రంగవల్లులు



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 14 :

మణుగూరు మున్సిపాలిటీలోని సుందరయ్యనగర్(కుంకుడుచెట్ల గుంపు) నందు ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేలా ముగ్గుల పోటీలు నిర్వహించుకోవడం, అందమైన ముగ్గులను మహిళలు తీర్చిదిద్దడం ఎంతో అభినందనీయమన్నారు. తొలుత ముగ్గుల పోటీ నిర్వహకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, బాబ్‌జానీ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కేవీ రావు, ముత్తయ్య, నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్‌రాజు**

కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:



ప్రతీ ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్‌రాజ్ అన్నారు. తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి అని, ఈ పండుగ విశేషంగా మూడు రోజులు జరుపుకుంటామని అన్నారు. చిన్నాపెద్దా అందరూ కలిసి సంతోషంగా జరుపుకునే పండుగ కావడంతో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని అన్నారు. యువకులు పతంగులు ఎగురవేసే సమయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## ఆత్మారాముని దేవాలయంలో శ్రీగోదాదేవి కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఆదివారం శ్రీగోదాదేవి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీఆత్మారామ టెంపుల్ చైర్మన్ గోర్సా అశోక్ ఆధ్వర్యంలో వేదపండితులు శాస్త్రయుక్తంగా కళ్యాణ క్రతువును నిర్వహించారు. అనేకమంది భక్తులు శ్రీగోదాదేవి కళ్యాణంలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

**-లక్ష్మీనగరంలో**

లక్ష్మీనగరంలోని శ్రీదాసాంజనేయస్వామి వారి ఆలయంలో ధనుర్మాసం చివరి రోజు ఆదివారం శ్రీగోదాదేవి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఆరుట్ల రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో భక్తుల జయజయ ధ్వానాల నడుమ శ్రీగోదారంగనాథ స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్యా సాంస్కృతిక ప్రదర్శన భక్తులను ఆలరించింది. కళ్యాణం అనంతరం ఆలయ ఆవరణంలో అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శిరపు వీరరాఘవరెడ్డి, టీటీడీహెచ్‌డీపీపీ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి, పతివాడ జగదీష్, పంపన శివరావు, వాకచర్ల బుజ్జి, పలువురు భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## సంస్కృతి, సంప్రదాయాల మేళవింపే సంక్రాంతి పర్వదినం




**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:

సంస్కృతి, సంప్రదాయాల మేళవింపే సంక్రాంతి పండుగ పర్వదినమని, భోగి, సంక్రాంతి, కనుమ పేరుతో మూడు రోజుల పాటు నిర్వహించుకునే ఉత్సవాలు ప్రజల్లో కొత్త ఆలోచనలకు, నూతనోత్తేజానికి నాంది పలుకుతాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని పాతకొత్తగూడెంలో యువజన సమాఖ్య నాయకుడు నిమ్మగడ్డ వికాస్ జ్ఞాపకార్థం ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ...



ప్రస్తుతం అంతరించిపోతున్న సంప్రదాయాలను గుర్తు చేసి వాటిని భావితరాలని అందించేందుకు పండగలు దోహదపడతాయని అన్నారు. పట్టణంలోని కూలీలైన్, చుంచుపల్లి మండలంలోని గరిమెళ్లపాడు గ్రామాలను సందర్శించారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వెంకటేశ్వరరావు, కంచర్ల జమలయ్య, రత్నకుమారి, ఫహీం, కిలారు ప్రసాద్, రామారావు, పుట్టి భాగ్యలక్ష్మీ, షహీన్, విజయలక్ష్మీలు పాల్గొన్నారు.

## ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలి

**- పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:

రాష్ట్ర, జిల్లా ప్రజలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా




కార్యదర్శి సాబీర్‌పాషాలు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవనంలో వారు మాట్లాడుతూ.. ధాన్యం ఇంటికి చేరిన వేళ బందుమిత్రులతో పశుపక్షాదులతో సంతోషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ప్రస్తుత ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్

## నా ఇంటిని కబ్జా చేశారు

## కార్పొరేటర్ భర్తలు బిక్కసాని జస్వంత్, ఆళ్ళ అంజిరెడ్డిలు బెదిరింపులకు పాల్పడుతున్నారు....

## విలేకరుల సమావేశంలో బాధితుడు పాలకుర్తి కృష్ణ దంపతుల ఆవేదన




**ఖమ్మం,జనవరి 14, ప్రభాతవార్త ః**
2004వ సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖమ్మం అర్బన్ సర్వే నెంబర్ 94లో 100గజాల నివాస ఇంటి స్థలం పట్టాను పాలకుర్తి జ్యోతి పేరుతో మంజూరు చేయటం జరిగిందని, అన్ని అనుమతులు తీసుకొని ఇంటిని నిర్మించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ, అతని భార్య పాలకుర్తి జ్యోతి తెలిపారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాలకుర్తి కృష్ణ మాట్లాడుతూ.... ప్రభుత్వం మంజూరు చేసిన నివాస స్థలంలో ఇంటిని నిర్మించుకోవటం జరిగిందని, ఆ విలువైన భూమిని తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మాపై కార్పొరేటర్ భర్తలు బిక్కసాని జస్వంత్, ఆళ్ల అంజిరెడ్డిలు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే స్థలాన్ని 2004వ సంవత్సరంలో వైరా ఎమ్మార్వోగా పనిచేస్తూ, ఎలక్షన్ డ్యూటీలో మరణించిన కందుల నాగేశ్వరరావు భార్య కందుల మార్తమ్మకు 2011వ సంవత్సరంలో అవార్డు కాపీ కింద, సర్వే నెంబర్ 94లో 175గజాల నివాస స్థలాన్ని ప్రభుత్వం ఇవ్వటం జరిగిందని, కందుల మార్తమ్మ, అతని కుమారుడు కందుల అనిల్ (రెవిన్యూ ఉద్యోగి) చెబుతున్నారని, ఈ స్థలాన్ని 2019వ సంవత్సరంలో గంగసాని అప్పారావు, బిక్కసాని సాయిగీత (20వ డివిజన్ కార్పొరేటర్ బిక్కసాని ప్రశాంతలక్ష్మి అత్త) బిక్కసాని జస్వంత్‌కు తల్లి... కందుల మార్తమ్మ, కందుల అనిల్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, 2011వ సంవత్సరంలో వాళ్ళకి నిజంగా 175 గజాల రివార్డు కాపీ ఇచ్చుంటే, వాళ్ళు 2021 రెవిన్యూ శాఖ నుండి ఎన్‌ఓసి తీసుకొని జస్వంత్ తల్లి సాయిగీత, గంగసాని అప్పారావుకు రిజిస్ట్రేషన్ చేయవలసి ఉంటుందని తెలిపారు. కానీ 2సంవత్సరాల ముందే అంటే 2019వ సంవత్సరంలోనే ఏలాంటి ఎన్ఓసీ లేకుండా రిజిస్ట్రేషన్ చేశారని విమర్శించారు. 2019వ సంవత్సరంలో గంగసాని అప్పారావు, బిక్కసాని సాయిగీత, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో టీఎస్‌బి పాస్లఓ ఇంటి నిర్మాణం కోసం ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని , ఆ టైంలో కూడా ఏలాంటి ఎన్వోసీ పెట్టలేదని తెలిపారు. అంతకంటే ముందే 2011నే తాము ఇంటి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. 2004తర్వాత నిర్మాణంలో ఉన్న నా ఇంటికి ఏ విధంగా పర్మిషన్ వారికి ఇచ్చారో తెలియడం లేదని, నా దగ్గర 2004లో 100గజాలు ఇచ్చినట్లుగా పట్టా, 2004 తర్వాత నిర్మాణం చేయుట నా ఇంటి ఫోటోలు నా దగ్గర ఉన్నాయన్నారు. ఈ స్థలం వివాదంపై టీఆర్ఎస్ మాజీ మంత్రి అనేకసార్లు నన్ను బెదిరించి, నాకు ప్లాట్ వదులుకోవాలని వార్నింగ్ ఇవ్వడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్‌కు సహకరించిన కందుల మార్తమ్మ, కందుల అనిల్‌కుమార్, గంగసాని అప్పారావు, బిక్కసాని సాయిగీత, బిక్కసాని జస్వంత్, ఆళ్ళ అంజిరెడ్డి, బిల్డింగ్ అండ్ ప్లానర్ వెంకట్రావులపై చట్టపరంగా చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భద్రునాయక్, సంఘం జిల్లా నాయకులు పి సుధాకర్ పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా భోగి వేడుకలు

## -నేటి తరానికి పండుగల ప్రత్యేకతను తెలియజేయాలి

## -మాజీ వార్డు మెంబర్ బండారు శరత్ బాబు



**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:**
మారుతున్న ఆధునిక కాలంలో నేటితరం యువతకి మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేస్తూ పండుగల ప్రత్యేకతను తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందని మాజీ వార్డు మెంబర్ బండారు శతర్ బాబు అన్నారు. పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలో గొల్ల బజారు వీధిలో భోగి పండుగ సందర్భంగా స్థానిక ప్రజలతో కలిసి భోగిమంటలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా బండారు తులసి స్మారక ముగ్గుల పోటీలు అదేవిధంగా భోగి పండుగ రోజు స్థానికులతో కలిసి భోగి మంటలు వేయటం గత పదేళ్లుగా కొనసాగుతున్న కార్యక్రమం అని అన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ప్రతి పండుగను జరుపుకునే విధంగా ఏర్పాటు చేయటం ప్రధాన లక్ష్యంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగలకు సొంత ఊర్లకు వెళ్లే ప్రజలు పోలీసు వారి సూచనలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పద్మనాభుని రవికుమార్, చలవాది మధు, చలవాది ప్రసాద్, శ్రీధర్, ఈశ్వర్, వెంకటేష్, బండారు సరస్వతి, చంద్రలేఖ, జీ.పద్మావతి, విశాలాక్షి, స్వరూప, సునీత, ధనలక్ష్మి, శ్యామల, కనకదుర్గ, శశిప్రియ, మంజుల కావ్య, వీరబాబు, రాంబాబు వివేక్ చంద్రలేఖ పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ప్రీమియర్ లీగ్ 2కు ఆహ్వానం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి నిర్వహించే దుమ్ముగూడెం ప్రీమియర్ లీగ్ 2 క్రికెట్ టోర్నమెంట్‌కు పలు క్రికెట్ టీంలను ఆహ్వానిస్తున్నట్లు దుమ్ముగూడెం యూత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన క్రికెట్ టోర్నమెంట్ దుమ్ముగూడెం మండలం ములకపాడు ఆసుపత్రి క్రీడా మైదానంలో ఈ నెల 15 నుండి ప్రారంభం అవుతుందని, ఆసక్తి గల క్రీడాకారుల తమ యొక్క టీం పేర్లను ఈ నెల 16వ తేదీ సాయంత్రం లోపు పంపించాలని వారు తెలిపారు.

మొదటి బహుమతి రూ.40వేలు, షీల్డ్, రెండవ బహుమతి రూ.20వేలు, షీల్డ్ అందివ్వనున్నట్లు ఎంట్రీ ఫీజు రూ.1600 చెల్లించాలని వారు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 8985114398, 6304494450, 9182767283, 8374172684 నెంబర్‌లకు సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.




## ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### -మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరీ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా తెలుగు ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడి ఆశీసులతో ప్రజలందరీకి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాక్షించారు.

## ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### -ఏఎస్పీ పరితోష్ పంకజ్



**భద్రాచలం, ప్రభాతవార్త:**
భద్రాచలం సబ్ డివిజన్ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ తెలిపారు. ఈ భోగి, సంక్రాంతి పండుగలను కుటుంబ సభ్యులతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పతంగులు ఎగుర వేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు పతంగులు ఎగుర వేసేటప్పుడు పెద్దల పక్కన ఉండి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, కోడి పందేలు, జూదం, బెట్టింగ్ వంటి వాటిలో పాల్గొనవద్దని, కోడి పందేలు, జూదం, బెట్టింగ్, డ్రంకెన్ డ్రైవ్‌లకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకోనబడతాయని హెచ్చరించారు.

## అధ్యయనోత్సవాల్లో తిరుప్పావై ప్రవచనాలు చెప్పిన గోదాలక్ష్మికి సన్మానం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో గత నెల 16వ తేదీ నుండి ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాల్లో ఆదివారం వరకు జరిగిన తిరుప్పావై ప్రవచనాలు వివరించిన దారూరి గోదాలక్ష్మికు దేవస్థాన అధికారులు ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం ముగింపు సందర్భంగా శ్రీస్వామి వారి ప్రతిమను బహూకరించి శాలువాలతో సత్కరించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.




# నేడు సంక్రాంతి

**-ఇళ్ల ముందు సంక్రాంతి రంగవళ్లులు**

**-ఆనందోత్సాహాలతో భోగి మంటలు**







మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 14: మండలంలోని ప్రజలు సోమవారం సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకోనున్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి శోభ నెలకొంది. ఆయా గ్రామాల పండుగ హడావుడితో మూడు రోజులుగా సందడిగా మారాయి. ఆడపడుచుల, అల్లుళ్ళ రాకతో ఇళ్ల కళకళలాడుతూన్నాయి. ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసేవారు, బంధువులు గ్రామాల్లోకి చేరుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పిల్లలు, పెద్దలు మైదానానికి చేరుకు గాలి పటాలు ఎగురవేశారు. అన్ని ఇళ్లల్లో అరిసెలు, సకినాలు, జంతికలు, చక్రాలు అన్ని రకాల పిండివంటలు తయారు చేసే పనిలో మహిళలు బిజీ బిజీగా ఉన్నారు. ఇళ్ల ముందు అందమైన ముగ్గులు వేసేందుకు అన్ని రకాల రంగులు సి ద్ధం చేసుకుంటున్నారు. మండల ంలోని ప్రజలు ఆదివారం భోగి పండగ ఘనంగా జరుపుకున్నారు. అందమైన ముగ్గులు వేసి రంగులు నింపారు.

**జాగృతి ఆధ్వర్యంలో...**

మణు గూరు మండల కేంద్రంలో భారత్ జాగృతి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి మంటల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పవన్ నాయక్ మాట్లాడుతూ మూడు రోజుల ముచ్చటైన సంక్రాంతి పండుగ ప్రజలందరీ జీవితాల్లో వెలుగులు ప్రసాదించి భోగ భాగ్యాలు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్, శివకృష్ణ, ఆదిత్య, కార్తిక్, చందు, చింటు, ముభీన్, ఉదయ్, ఇంజుమామ్, నిధీప్, సాయి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 14 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆదివారం మణుగూరులోని తన నివాసంలో జాతీయ మానవహక్కుల, వినియోగదారుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మందాడి సంజీవరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి, జీవరత్నం, కేవీ రావు, సంఘం నాయకులు బోగ ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## సాయం చేస్తూ.. చేదోడుగా నిలుస్తూ!

కరకగూడెం,ప్రభాతవార్త:




సర్వం కోల్పోయి అవస్థలు పడుతున్న బాధితులకు ప్రాణిక్ హీలింగ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆపన్నహస్తం అందించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం నర్సంపేట, మోతె గ్రామాలకు చెందిన దొడ్డి సూర్యం, మెంతని శంకర్ పూరిఇళ్లు ఇటీవల షార్ట్‌సర్క్యూట్, కారణంగా కాలిపోయి వారు సర్వం కోల్పోయారు. ఆదివారం కరకగూడెం గ్రామానికి చెందిన సికింద్రాబాద్ ప్రాణిక్ హీలింగ్ సభ్యులు షేక్ సోందుపాషా ఆద్వర్యంలో భాధితులకు బియ్యం, దుస్తులు, నిత్యావసరాలు, పిల్లలకు పుస్తకాలు, పెన్నులు 2 వేల రూపాయలు నగదు అందజేశారు. సంస్థ సభ్యులు సమీర్, ఆరిఫ్, సాయి, తధితరులు పాల్గొన్నారు..

## నేడు మల్లెలమడుగు పాఠశాల ప్రథమ ఉపాధ్యాయుడి వర్ధంతి

అశ్వాపురం,జనవరి14,ప్రభాతవార్త.



ప్రస్తుత మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను 1963వ సంవత్సరంలో తన స్వంత ఖర్చులతో పూరిపాకలో పాఠశాలను నెలకొల్పి వందలా దిమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పాఠశాల ప్రథమ ఉపాధ్యాయుడు స్వర్గీయ తిప్పారెడ్డి నారాయణరెడ్డి ప్రథమ వర్ధంతి నేడు మొండికుంటలోని ఆయన స్వగృహంలో జరుగనుంది. సుదీర్ఘకాలం పాఠశాలలో పనిచేసిన మృతుని ప్రథమ వర్ధంతికి ఎందరో ప్రముఖులు ఉపాధ్యాయులు హాజరు కానున్నారు.

## క్రీడాకారులకు క్రీడాస్ఫూర్తి అవసరం

**ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్**

పినపాక, జనవరి 14, ప్రభాతవార్త



పండుగల సందర్భాలలో గ్రామాల్లో నిర్వహించే క్రీడలు మంచి ఆహ్లాదకర వాతావరణానికి దోహద పడతాయని ఇ.బయ్యారం ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్ అన్నారు. ముఖ్యంగా యువతలో స్నేహభావం పెరుగుతుందన్నారు. మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానిన పెంపొందింప జేస్తాయని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం పాల్గొనాలన్నారు. ప్రతి సంవత్సరం సీతంపేట, ఉప్పాక గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆటలో గెలుపు ఓటములు సహజమని క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో మెలగాలని సూచించారు. అనంతరం గెలిచిన జట్టుకు మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్ షీల్డును ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడుపరాదు

**సిఐ శివప్రసాద్**

పినపాక, జనవరి 14, ప్రభాతవార్త



మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఈ.బయ్యారం సిఐ శివప్రసాద్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన ఈ బయ్యారం క్రాస్‌రోడ్డులో ఆదివారం ఎస్ఐ నాగుల్ మీరాతో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ఎ టువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా పోలీసు సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టామని, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు సైతం నిర్వహిస్తున్నామని సిఐ తెలియజేశారు. అదేవిధంగా సైబర్ నేరాలు సైతం జరిగే అవకాశం ఉందని పండుగల నేపథ్యంలో డిస్కౌంట్ ఆఫర్ల పేరుతో ప్రజలు మొబైల్‌కి వచ్చే మెజేస్‌లు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోడి పందాలు, పేకాటలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ దిలీప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు

అశ్వాపురం,జనవరి14,ప్రభాతవార్త.




సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం మొండికుంట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొండికుంటలోని బొడ్రాయి చౌరస్తాలో సీసీ రోడ్లపై మహిళలు ముగ్గులు వేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పోటీలలో 57మంది మహిళలు పాల్గొన్నారు. అశ్వాపురం ఎస్సై సురేష్ పంచాయతీ వార్డుసభ్యులు మొర్శినేని చంద్రకళ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. పోటీలలో ప్రథమ బహుమతి పాయం నిరోషా ద్వితీయ బహుమతి జి సౌమ్య తృతీయ బహుమతి గొడుగు రమ్య సాధించారు. విజేతలకు ప్రథమ బహుమతి 2016 రూపాయలు కొప్పుల శ్రీనివాసరెడ్డి వనజ దంపతులు, ద్వితీయ బహుమతి 1516రూపాయలు నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధు సూదన్‌రెడ్డి దంపతులు తృతీయ బహుమతి నేలపట్ల రమణారెడ్డి రాణి దంపతులు అందజేశారు. పోటీలలో పాల్గొన్న మహిళలందరికి కన్సోలేషన్ బహుమతులను న్యాయ నిర్ణేతల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్‌ను యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొండికుంట రామచంద్రాపురం ఎంపీటీసీలు కమటం నరేష్ గాదె జయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండాబత్తుల ఉపేందర్ మారోజు కృష్ణమాచారి చిట్యాల సత్యం పర్వత నరేష్ అధిక సంఖ్యలో యూత్‌సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

**అశ్వాపురంలో** :మండల కేంద్రంలో మనగ్రోమోర్ ఆధ్వర్యంలో కాల్వబజార్‌లో శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మనగ్రోమోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు కోరమండల్ కంపెనీ ఏరియా మార్కెటింగ్ మేనేజర్ కిషన్ చేతులమీదుగా, శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు సర్పంచ్ బానోత్ శారద చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

# అత్యంత వైభవంగా గోధారంగనాథుల కళ్యాణం

*గార్ల, జనవరి14 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నారాయణస్వామి దేవాలయం, మండల పరిధి సీతంపేట రామాలయంలో ఆదివారం ఉదయం అంగరంగ వైభవంగా శ్రీగోదారంగనాధుల కళ్యాణం మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. జిల్లాలోనే చరిత్ర ప్రసిద్ధి గాంచి దేశంలోనే అరుదుగా కనిపించే శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగాను సిరి సంపదలను కటాక్షించే సుందర మూర్తులు శ్రీగోదా రంగనాధులు మండల కేంద్రంలో కొలువైనారు. ధనుర్మాసోత్సవాలలో భాగంగా శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు, నిత్యం స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేకపూజలు అర్చనలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. భోగి పర్వదినాన శ్రీగోదాలక్ష్మీనారాయణ స్వామికి కళ్యాణం జరిపించడం ఆనవాయితీ. రంగు రంగుల పూలతో ఆలయంలోని కళ్యాణ మండపాన్ని సుందరంగా అలంకరించినారు. మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పద్మావతి దంపతులు, బనుకు శ్రీనివాస్ యాదవ్ ప్రమీల, మాటేటి హరిప్రసాద్ పద్మజ, కాండూరి రామానుజాచారీలు శ్రీమతి, కొదుమూరి సీతరాములు శోభారాణి, కాండూరి శ్రావణ్‌కుమార్ చారీలు గాయత్రి జ్యావల్లి, కాండూరి శేషాచార్యులు వాణి, వడ్డె ఉదయ్‌కుమార్ నాగరాణి, దంపతులు, తొలుత కాండూరి శ్రవణ్‌కుమారాచారీలు గాయత్రి జ్యావల్లి దంపతులు, 50వేల రూపాయల విలువ చేసే బంగారు గాజులు అమ్మవారిఇక సమర్పించి కళ్యాణ ఘట్టంలో పీఠలమీద కూర్చోని



అమ్మవారికి భక్తి శ్రద్దలతో పట్టువస్త్రాలు సమర్పించినారు. అర్చకులు తొలుత అమ్మవారికి, స్వామివారికి అభిషేకం జరిపించి, నూతనపట్టు వస్త్రాలు సమర్పించి గజమాల పూలదండలతో అలంకరించి భక్తుల జయ జయద్యానాల మద్య అమ్మవారిని కళ్యాణమండపంలోకి వేంచేపుచేశారు. వేధమంత్రాలు, భక్తుల గోవిందా నామస్మరణతో ఆలయం మారు మ్రోగింది. కాండూరి లక్ష్మీనారాయణ చార్యులు వేదమంత్రాలు నడుమ గోదారంగనాధులకు విక్షేసకపూజ, కంకణధారణ, కన్యాదానంచేసి జిలకరబెల్లం ఉంచుతు మేళతాళాలతో కళ్యాణతంతు ముగించారు. గత 25సంవత్సరాలు బూడిద అరుణ్‌గౌడ్, రాణి దంపతులు ఆనవాయితిగా స్వామి వారికి ప్రసాదాలను సమర్పించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం స్వీకరించారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం రాంబాబు, టిటిడి దేవస్థాన ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, వేమిశెట్టి శ్రీనివాస్, పబ్బిశెట్టి రంగారావు, భక్తజన భజనమండలి జక్కుల పాండురంగారావు, అనంతకుమారి, సుదర్శనరావు, అధికసంఖ్యలో మహిళలు, భక్తులు తదితరులున్నారు.



సీతంపేట రామాలయంలో గోదారంగనాధుల కళ్యాణం:

ప్రతియేటా ఆయవాయితీగా మండల పరిధి సీతంపేట రామాలయంలో అర్చకులు తిరునగిరి యాదగిరిస్వామి స్వామివారికి, అమ్మమవారలకు అభిషేకాలు జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల పూలతో వైభవంగా అలంకరించిన కళ్యాణ మండలపంలోకి వేంచేపుచేశారు. సీతంపేట సర్పంచ్ బాణోత్ లావణ్య శ్రీనివాస్ దంపతులు, కురుకుంట్ల కిషోర్ సుజాత దంపతులు, బాల్‌సింగ్ సిరి దంపతులు పట్టువస్త్రాలు, పూలమాలలు సమర్పించగా సన్నాయి మేళతాళాల నడుమ వేదమంత్రోత్సరణాలతో అర్చకులు గోదారంగనాధుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. భక్తులు కమనీయంగా జరిగిన కళ్యాణాన్ని కనులార వీక్షించి పునీతులైనారు. అనంతరం అత్యధికంగా పాల్గొన్న భక్తులు తీర్థప్రసాదాలు, అన్నదానం స్వీకరించారు. ఈకార్యక్రమంలో వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, ఉప్పల హరీష్ సాయి అనుప్రియ, సాయిశ్రావణి, సాయిమణికంఠ, ప్రముఖులు, పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## హరిదాసు వేషదారణలో అలరించిన బాలుడు హనిస్క్ సాయి ...





*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రభాతవార్త14:*

అంతరించిపోతున్న భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలనే చక్కటి అలోచనతో ఓ పదేళ్ళ బాలుడు హనిస్క్ సాయి హరివేషదారణతోపట్టణంలోనే అంబజార్‌లో ప్రతి దుకానం వద్దకు వెళ్ళ సంక్రాంతి పండుగ విష్టతను,ఈ పండుగలో ప్రధాన ఆకర్షణగా నిలిచే హరిదాసు,డుడూ,బసవన్నల నృత్యాల విశిష్టతను ప్రజలకు తెలియజేస్తు అందరిని అకట్టుకునే ప్రయత్నం చేశారు.పూర్వ కాలంలో హరిదాసులు తెల్లవారు జామున్నే ప్రతిఇంటికి తిరుగుతు సందడి చేసేవారు.నేడు అపరిస్థితి లేకుండాపోయింది.ఈ క్రమంలో పట్టణంలోని ప్రముఖ వ్యాపారీ పూల్లు నారయణ మనవడు,పూల్లురి సురేష్,సూజాతల కుమారుడైన హనిస్క్ సాయి మహబుబాద్ జిల్లాలోనే గీతాంజలి పాఠశాలలో 5వ తరగతిఇంగ్లీష్ మీడియం చదువుకుంటున్న ఈ బాలుడుకు హరిదాసు వేషదారణ వేసి మన సంస్కృతి సంప్రదాయలను కాపాడాలని వీటిని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఇలా వేశం కట్టి పట్టణంలోని అన్ని విధుల్లో తిప్పారు.హరిదాసు వేశదారణలో ఉన్న ఈ బాలుడును చూసివారంత మంత్రముగ్దులైయ్యారు.

## పేదలను అభివృద్ధి చేయడమే కర్తవ్యం

*మరిపెడ,జనవరి14,ప్రభాతవార్త*

పేదలను అభివృద్ధి చేయడమే మా కర్తవ్యం అని వాసవిక్లబ్ మండల అధ్యక్షుడు గర్రెపల్లివెంకన్న అన్నారు. ఆదివారం మున్సిపాలిటికేంద్రంలో సంక్రాంతి పండుగలో భాగంగా భోగిపండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతి కారంపుడిఅరుణ, ద్వితీయ బహుమతి దోమల దివ్యవాణి, తృతీయ బహుమతి తల్లాడ స్రవంతి, కన్సోలేషన్‌బహుమతులు కారంపుడి స్రవంతిలకు కుక్కర్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూకులమత బేధాలకు అనుగుణంగా పార్టీలకతీతంగా వాసవిక్లబ్ ఆధ్వరనయంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడమే మా ప్రధానకర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరి విజయ్‌కుమార్, ట్రెజరర్ వి.కిరణ్, వి.నాగేశ్వర్‌రావు, వి.భరత్, భద్రయ్య, నాగేశ్వర్‌రావు, దిలీప్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతే కాంగ్రెస్ ద్యేయం

*మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి14,ప్రభాతవార్త*

జాతీయ సమైక్యతే కాంగ్రెస్ ప్రధాన ద్యేయం అని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు, బిసి సంక్షేమసంఘంరాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు అన్నారు. ఆదివారం బొగి,సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొనిభారత్ జోడోయాత్రయకు సంఘీభావంగా జోడోయాత్ర పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మలిదశ జోడోన్యాయ్‌యాత్ర దేశ సమగ్రతకు, ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అనిఅభివర్ణించారు. ఈ రోజు మణిపూర్ రాజధాని ఇంఫాల్ నుండి రాహుల్‌గాంధీ యాత్ర ప్రారంభించినట్లుతెలిపారు. ఈ యాత్ర 15రాష్ట్రాల మీదుగా 100అసెంబ్లీ స్థానాల గుండా 66రోజుల పాటు యాత్ర సాగి మార్చి 20న ముంబైలో ముగుస్తుందని అన్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, అవినీతి,నిత్యవసర వస్తువుల పెరుగుదల తదితర అంశాలపై దేశప్రజలను జాగృతం చేస్తారని అన్నారు. నేర, అవినీతిరహిత భావిభారతం కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర విజయవంతం కోసం ప్రతి కార్యకర్తచేయిచేయి కలిపి ఐక్యతతో కదం తొక్కాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా భోగి పండుగ వేడుకలు

*మరిపెడ,జనవరి14,ప్రభాతవార్త*



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు ఆదివారం భోగి వేడుకలనుఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయబద్ధంగా మహిళలు ఉదయాన్నే నిద్రలేచి భోగి మంటలువేసుకొని ఇంటిల్లిపాది తలంటు స్నానాలు ఆచరించి నూతన



వస్త్రాలు ధరించి పిండివంటలు చేసుకొని పరమన్నం వండుకొని అంగరంగ వైభవంగా భోగి వేడుకలు నిర్వహించుకున్నారు. స్థానిక రామాలయం లోప్రత్యేక పూజలు చేశారు. ఆయురారో గ్యాలతో, సిరి సంప దలతో, పిల్లాపాపలతో, పాడిపంటలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయి



*మహబూబాబాద్,జనవరి14,ప్రభాతవార్త*

క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో దొహదపడుతాయని సేవాలాల్‌సేన జాతీయ కోర్‌కమిటీ సభ్యులు ధరావత్‌మోతీలాల్‌నాయక్ అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని శనిగపురం శివారు గుండ్లబొడుతండాలోగత 3రోజులుగా నిర్వహిస్తున్న షటిల్‌టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి ఆదివారం బహుమతులు అందజేశారు.మొదటి బహుమతి ధరావత్ కళ్యాణ్‌రామ్, శ్రీనివాస్‌నాయక్ టీం గెల్చుకున్నారు. ద్వితీయ బహుమతిని సేవాలాల్‌వెంకన్న, వంశీకృష్ణనాయక్‌లు గెల్చుకున్నారు. అనంతరం మోతీలాల్‌నాయక్ మాట్లాడుతూ గ్రామీణ తండాలల్లోక్రీడలను ప్రొత్సహించాలన్నారు. క్రీడలు మానసిక ఆనందాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. ప్రతి ఒక్కరు క్రీఢాస్పూర్తిని కలిగిఉండాలన్నారు. సేవాలాల్‌సేన క్రీడాకారులను ప్రొత్సహిస్తుందని, మానుకోటలో ఇండోర్‌స్టేడియంఏర్పాటు చేసేలా ఎమ్మెల్యే కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకన్ననాయక్, రాజునాయక్, బన్సిలాల్‌నాయక్,లింగన్ననాయక్, రవికుమార్, రాజు,రమేష్,హతిరామ్, శంకర్‌నాయక్, కళ్యాణ్‌రామ్, తండాపెద్దలు, యువకులుతదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ముగ్గుల పోటీలు

*మహబూబాబాద్,జనవరి14,ప్రభాతవార్త*

మకరసంక్రాంతి పర్వదినం సందర్భంగా మున్సిపాలిటి పరిధిలోని 13వ వార్డులో ముగ్గుల పోటీలు నిర్వహించారు.మహిళలు తీరొక్క ముగ్గులు వేసి చూపరులను ఆకట్టుకున్నారు. బసవన్నలు, గొబ్బెమ్మలు, పతంగులు, దేవతల,శాంతిపావురం, నెమలి తదితర అనేక రకాల ముగ్గులు వేశారు. మహిళలు పలు రూపాల్లో వేసిన ముగ్గులు మకరసంక్రాంతి పండుగను ఇనుమడింపచేయడమే గాక ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లోఉత్తమ ప్రతిభ కనభర్చిన మహిళలు మొదటి బహుమతి పమ్మి ప్రభావతి, ద్వితీయ బహుమతి డి.స్వాతి,

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా చూసుకుంటాం

**కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:**




కామేపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలు నాయక్ కుటుంబాన్ని మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ ఆదివారం పరామర్శించారు.ఇటీవల లాలునాయక్ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.నాయక్ మృతి తీరని లోటని వారి సేవలు మరువలేనివని అన్నారు.వారి ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.లాలు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. లాలునాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.... బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా చూసుకుంటామన్నారు.సమస్యలను పరిష్కరించి ప్రజలను ఆదుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సునీతలక్ష్మీనారాయణ, సర్పంచులు అజ్మీర అర్జున్, కోడెం సులోచన, లకావత్ సునీత, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, కాంగ్రెస్ నాయకులు దేవేండ్ల రామకృష్ణ, నల్లమోతు వెంకటనర్సయ్య, బానోత్ నర్సింహనాయక్, మేకల మల్లికార్జున్, దొడ్డ వేణు, అజ్మీర శివ, అజ్మీర రవి, అజ్మీర భాస్కర్, సిరిపురపు రవి, బాలు, అజ్మీర లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కొర్ర ద్వాలి, యన్నమాల సుశీల, అజ్మీర పాపియా, పాస్టర్, దొడ్డిగర్ల ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు భరోసా



**కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:**

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఐటీ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ కామేపల్లిలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు.ఇటీవల మృతి చెంది న సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలు నాయక్, గోపాలపురం తండాలో మృతి చెందిన లావుడ్యా లింగమ్మ, ఉపాధ్యాయుడు జగన్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.తమ వంతు ఆర్థిక సహకారాన్ని కూడా అందించారు.అదే విధంగా ఇటీవల ప్రమాదంలో గాయపడిన కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, గోపాలపురంతండాకు చెందిన మరో యువకుడుని కూడా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

అధైర్య పడవద్దని తాను అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు జిల్లా,మండల నేతలు అంతోటి అచ్చయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, కొనకంచి శంకర్‌రావు, ఏపూరి పాపారావు, జల్లి రాములు, కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, ముప్పాల రాము, చిప్పలపల్ల పుల్లయ్య, అజ్మీర కుమార్, బత్తుల పుల్లయ్య, గుడివాడ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అజ్మీర హరినా యక్, అజ్మీర రమేష్, అజ్మీర కృష్ణ, సింగరేణి మండల నాయకులు అజ్మీరా వీరన్న, మండల ప్రెసిడెంట్ ఉమాశంకర్, ఎంపీపీ శకుంతల, సర్పంచ్ కిషోర్‌కుమార్, కో ఆప్షన్ అనిఫ్, సొసైటీ డైరెక్టర్ రోశయ్య, దేగల ఉపేందర్, యూత్ బానోత్ కోటి, కరణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో భోగి వేడుకలు





**దమ్మపేట, జనవరి 14 ప్రభాతవార్త**

మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఆదివారం భోగి వేడుకలు ఘనంగా జరిపారు. తెల్లవారుఝామున 4గంటల సమయం నుండే పలు వీధుల్లో, ఇళ్ళ వద్ద భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని భోగిమంటలు వేశారు. యువత ప్రధాన సెంటర్‌లో భోగి మంటలు వేసి ఉత్సాహంగా గడిపారు. సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని పర్వదినాలు ప్రతీ ఇంటికి పండుగ దినం కావాలని అన్నారు. గృహాల వద్ద ఏర్పాటు చేసిన భోగి మంటల వద్ద నీటిని వేడిచేసుకొని తలస్నానాలు ఆచరించి నూతన వస్త్రాలను ధరించారు. అనంతరం తమ ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు జరిపారు. దీంతో మండల వ్యాప్తంగా బంధువులతో, సంక్రాంతి ముగ్గులతో పండుగ వాతావరణం కొట్టొచ్చినట్లు కనబడింది. స్థానిక రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో భోగి సందర్భంగా గోదా రంగనాథ కల్యాణం జరిపారు. పలువురు కల్యాణం తిలకించి పూజలు చేశారు.

## పేటలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**అశ్వారావుపేట రూరల్, జనవరి 14 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆదివారం సాయంత్రం పోలీస్‌లు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. స్థానిక పాపిడగూడెం రోడ్‌లో సిఐ కరుణాకర్ నేతృత్వంలో వాహనాలను తనిఖీ చేశారు. వాహన దారులను బ్రీతింగ్ ఎనలైజర్‌తో తనిఖీలు చేసి జరిమానాలు విధించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పోటీలు



**కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం మద్దులపల్లి, పింజరమడుగు గ్రామాలలో డీవైఎఫ్ఐ, మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం క్రీడా పోటీలను నిర్వహించారు.సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు వింజం నాగభూషణంలు పోటీల సందర్భంగా క్రీడా కారులనుఉద్దేశించి ప్రసంగించారు.అదే విధంగా గిరిజన సంఘం, రైతు సంఘం ఆధ్వర్యలో క్రికెట్ పోటీలు, కబడ్డీ,వివిధ సాంస్కృతిక,ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ క్రికెట్, కబడ్డీ పోటీలను ప్రారంభించారు.తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదర్శ రైతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ సత్కరించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అడప ఉపేందర్, గుండా వెంకట్‌రెడ్డి, సైదులు, సకినాల శ్రీనివాస్, కార్యకర్తలు లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, మేడ నాగేశ్వరరావు, సత్తి మల్లయ్య, సైదులు, రాజశేఖర్, లక్ష్మయ్య, గుజర్లపూడి రాంబాబు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, కిన్నెర రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.క్రికెట్ ఆడి క్రీడా కారులను వారు ఉత్సహ పరిచారు.




## ఆనందోత్సాహాలతో భోగి వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, జనవరి 14 ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో అశ్వారావుపేట మండలంలో సందడి నెలకొంది. సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఇళ్ళ ముందు రంగవల్లులు కనువిందు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఆదివారం భోగి వేడుకలలో నేపథ్యంలో గృహ సముదాయాలు, ప్రధాన కూడలిల వద్ద భోగి మంటలు వేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. భోగిని పురస్కరించుకొని పలుచోట్ల తెల్లవారుజామున భోగి మంటలు వేసి సంక్రాంతికి స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా భోగిమంటల వద్ద పూజలు జరిపారు. ఇంటి ఆవరణలో రంగు రంగులతో కూడిన ముగ్గులతో మహిళలు పండుగకు స్వాగతం పలికారు. అదే విధంగా సుదూర ప్రాంతాల నుండి బంధువుల రాకతో గృహాల వద్ద సందడి నెలకొంది.

## అమ్మసేవాసదనంలో దుస్తులు పంపిణీ




**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**

అశ్వారావుపేట వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక అమ్మసేవా సదనంలో వృద్ధులకు చీరలు, టవల్స్, స్వీట్లు పంపిణీ చేశారు. ఆదివారం భోగి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజ్, రీజనల్ సెక్రటరీ భోగవల్లి రాంబాబు, జల్లిపల్లి గుప్త, శీమకుర్తి సుబ్బారావు, కుమార్‌రాజ, బాలగంగాధర్, కొణిజర్ల ఉమామహేశ్వరరావు, శీమకుర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



**దమ్మపేట, జనవరి 14 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నిర్వహించిన ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు, యువత, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు ఆకర్షణీయమైన ముగ్గులు వేసి రంగులు అద్దారు. న్యాయ నిర్ణేతలు ప్రథమ కిష్ట అంకిత, ద్వితీయ ఆంగోతు ప్రభావతి, తృతీయ చీపు నవతి, చతుర్ధ బహుమతిని నందిగామ సునీతలు సాధించగా వీరికి అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# ప్రజా వ్యతిరేక సాహిత్యాన్ని నిషేధించాలి

-సమాజాన్ని ప్రక్కదారి పట్టిస్తున్న టీవీ సీరియల్స్-గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలి-మాజీ ఎమ్మెల్యే గుమ్మడి



**కారేపలి, జనవరి 14, ప్రభాతవార్త :** నేటి సమాజంలో ప్రజలను ప్రక్కదారి పట్టిస్తున్న ప్రజా వ్యతిరేక సాహిత్యాలను పాలక ప్రభుత్వాలు నిషేధించాలని సమాజాన్ని ప్రక్కదారి పట్టిస్తున్న టీవీ సీరియల్స్ ను నిలిపివేయాలని కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహించాలని మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య ఆదివారం పేర్కొన్నారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి మండలం



టేకులగూడెం గ్రామంలో యువతీ యువకులను ఉత్సాహ పరిచేందుకు సంక్రాంతి సందర్భంగా గ్రామీణ క్రీడలు, ముగ్గులు, క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రజాపంథా మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో యువతీ, యువకులు తమ ప్రతిభను కనబరిచేందుకు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడలు, ముగ్గులు, క్రికెట్, వాలీబాల్, నిమ్మకాయ చెంచా, ఆట, డ్యాన్స్ పోటీలు నిర్వహించడం వలన యువతీ, యువకులలో ఐక్యత, స్నేహం, సుహృద్భావ, మానసిక ఉల్లాసం, ఆత్మీయత పెరుగుతాయని అన్నారు. నేడు సమాజంలో విష సంస్కృతి, అవిద్య, అజ్ఞానం, మూడనమ్మకాలు, పేదరికం, మోసాలు, స్త్రీలపై అత్యాచారాలు, ప్రభుత్వాలు మద్యపాన వ్యాపారాలు చేయడం, త్రాగిన ప్రజలు ప్రక్కదారులు పట్టడం వలన, సంస్కృతి మరుగున పడిపోతుందని ఆవేదన వ్యక్తం దీంతో పెట్టుబడిదారీ వర్గాలు లాభ పడుతున్నాయని అన్నారు. ప్రజలను విభజించి పాలించే పరిస్థితులు నేడు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. సినిమాలు, టీవీ సీరియల్లో ప్రజలలో ఈర్ష ద్వేషాలు, పగ, కక్షలు, కార్పన్యాలు పెంచుతున్నాయని అన్నారు. కుటుంబాలలో కలతలు, తగాదాలు సృష్టిస్తున్నాయని వారు విమర్శించారు. ప్రజా వ్యతిరేకమైన సాహిత్యాన్ని నిషేధించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం టేకులగూడెం ఉద్యోగస్తుల గుమ్మడి నర్సయ్యకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో



ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, పిడీఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఆజాద్, పివైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎన్వీ రాకేష్, టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు గుమ్మడి సమ్మయ్య, పాపయ్య, సర్పంచ్ సున్నపాక అనసూయ, ఉప సర్పంచ్ రామారావు, ప్రజాపంథా మండల నాయకులు తేజ, భాస్కర్, సరోజిని, రంగయ్య, పాపారావు, నాగయ్య, పీడీఎస్‌యు నాయకురాలు గుమ్మడి పవిత్ర, చైతన్య, రవీనా, కనకరాజు, కోటి, అశోక్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి రంగరంగ వైభవంగా జరుపుకోవాలి: డాక్టర్ కాపా

**వైరా,జనవరి14,ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు రంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందించారు. మొదటి బహుమతిగా రైస్ కుక్కర్‌ను రమా, రెండో బహుమతి మిక్సీని అనిత, మూడో బహుమతి నాన్‌స్టిక్ పాన్ సెట్‌ను నందినికి అందించారు. కన్సొలేషన్ బహుమతులు ముగ్గులు వేసిన ప్రతిఒక్కరికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ మరక సంక్రాంతి పండుగ విశిష్టత గురించి వివరించారు. ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించడం వలన మహిళలు





సంక్రాంతి సంబరాన్ని అంబరాన్ని తలపించేలాగా ముగ్గులు వేశారు అని తెలిపారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా లయన్స్‌క్లబ్ సాంప్రదాయాలకు పెద్ద పీఠ వేస్తూ ముగ్గుల పోటీలు నిర్వహిస్తుదని అన్నారు. ఈ సంక్రాంతి తెలుగు రాష్ట్రాల్లో, తమిళనాడు వైభవంగా జరుపుకుంటారని అన్నారు. సంక్రాంతి పండుగ అనగానే రంగులు, పతంగులు, ముగ్గులు, గంగిరెద్దులు, గొబ్బెమ్మలు, హరిదాసులతో తెలంగాణ సైతం సాంప్రదాయ, సంక్రాంతిని అంగరంగ వైభవంగా ప్రజలందరూ జరుపుకోవాలని అత్యధికంగా మహిళలు ముగ్గులకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఐదో వారునడ కౌన్సిలర్ రీజియన్ మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత మాట్లాడుతూ సంపదకు అది దేవత లక్ష్మీ మీ దేవి అని తెల్లవారుజామున ప్రతి వీధిలోకి వస్తుందని, ఏ ఇంటి ముందు అయితే శుభ్రగాతుడిచి కళ్ళాపు చల్లి ముగ్గు వేసి ఉంటుందో ఆ ఇంట్లోకి ప్రవేశిస్తుందని అంటారని అన్నారు. ఆయురారోగ్యాలతోటి ధనధాన్యాలతోటి సుఖశాంతుల నింపుతుందని విశ్వసిస్తారని అన్నారు. అందుకే తెల్లవారుజామున ముగ్గు వేసి లక్ష్మీ మీ దేవి ఇంట్లోకి ఆహ్వానిస్తారని అంటారని



తెలిపారు. ముగ్గు పిండితో ముగ్గు వేసిన ఇంట్లోకి క్రిమికీటకాలు రావని అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను నేటి మహిళలు యువత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. క్లబ్ అధ్యక్షురాలు వుండ్రు వరలక్ష్మి మాట్లాడుతూ ముగ్గులు వేసిన ప్రతి మహిళలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లగడపాటి లక్ష్మీరాజ్యం, లక్ష్మీబాయ్, డాక్టర్ కోటయ్య, జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, గద్దె నీరజ, పదిమల పుష్పలత, వై.శ్రీదేవి, గోపి, ఏపూరి రాజారావు, చక్రవర్తి పాల్గొన్నారు.

..




# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఐటీ కమిషనర్ జీవన్‌లాల్



**కారేపలి, జనవరి 14, ప్రభాతవార్త :** సింగరేణి మండలం వెంకటయ్యతండా గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జగన్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని తన వంతు సహకారాన్ని అందజేస్తానని భరోసా కల్పించారు. ఇద్దరు కుమారులను విద్య విషయంలో అవసరం వచ్చిన తాను సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెదబోయిన ఉమాశంకర్, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, తొడుదలగూడెం సర్పంచ్ బానోత్‌కుమార్, జూపల్లి రాము, కోటి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన భోగి, సంక్రాంతి



**కారేపల్లి,జనవరి 14, ప్రభాతవార్త :** సింగరేణి మండలంలోని అనేక గ్రామాలలో ఆదివారం అచ్చమైన సంక్రాంతి సంబురాలతో కళకళలాడుతున్నాయి. పంటల దిగుబడి ఆశాజనకంగా ఉండటంతో అన్ని వర్గాల ప్రజల్లో కొంగొత్త సంక్రాంతి కనిపిస్తోంది. ఉద్యోగ, వ్యాపారాల కోసం పట్టణాలు, నగరాలకు వెళ్ళి స్థిరపడిన వారంతా అయిన వారి మధ్య పండుగ జరుపుకోవడం కోసం స్వగ్రామాలకు తరలిరావడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. ఇంటి ముంగిట సప్తవర్ణశోభితమైన రంగవల్లులు భోగి పండుగకు స్వాగతం పలికాయి. కొక్కొరోకో అంటూ... తొలి కోడి కూయగానే గ్రామాల్లో నువ్వు ముందా... నేను ముందా.... అని పోటీ పడిన చందంగా భోగి మంటలు వెలిగించారు. చలి వాతావరణంలో భోగి మంటల వద్ద ఆనందంగా గడిపారు. సూర్యోదయానికి ముందే మహిళలు ఇండ్ల ముందు



కల్లాపు చల్లి ముత్యాల ముగ్గులు వేసి రంగులద్దారు. రంగవల్లుల మధ్యలో దోవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచి పుష్పాలతో అలంకరించారు. ధనుర్మాసం కావడంతో ఉదయమే నుదుట నామాలు ధరించిన హరిదాసుల సంకీర్తనలు వీనుల విందు గొలుపుతున్నాయి. పట్టణాలు, నగరాల నుంచి కుటుంబ సమేతంగా వచ్చిన వారితో పల్లెల్లో కార్ల సందడి నెలకొంది. గ్రామాల్లో యువకులు, విద్యార్థులు గాలిపటాలు ఎగరేస్తూ ఆనందోత్సాహాలతో ఉన్నారు.

## వైభవంగా గోదాదేవి కళ్యాణం



**ఏటూర్‌నాగారం, జనవరి 14, ప్రభాతవార్త:**

స్థానిక శ్రీ సీతారమచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం వైభవంగా గోదాదేవి కళ్యాణాన్ని అర్చకులు నాగేశ్వరరావు శర్మ వేధ మంత్రోశ్చరణల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నాగేశ్వరరావు శర్మ మాట్లాడుతూ గోదాదేవి, రంగనాధుల కళ్యాణానికి విశేషముందని గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి శ్రీ రంగనాధుని వివాహమాడటం గోదాదేవి కళ్యాణ ప్రత్యేకత అని వివరించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మోడెం రమేష్ గౌడ్, తాడూరి వీర బాంధవ స్వామి, ఇర్సవడ్ల భిక్షపతి, బ్రహ్మం, సదానందం, సుదర్శన్, భద్రు నాయక్, వీరాచారి, కృష్ణవేణి దంపతులు, కాకులమర్రి భాస్కర్‌రావు, పర్వతాల రాంబాబు, చిదిరాల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోగి సంబరాలు

**ఏటూర్‌నాగారం, జనవరి 14, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో బోగి సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ( పత్యేక వేకువ జామునే బోగి మంటలువేసుకొని సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతి అంటే మూడు రోజుల పాటు జరుపుకునే సంబరాల పండుగ అని ఈ పండుగ రోజులో మొదటి రోజు బోగి పండుగ ఆధ్యాత్మికంగా బోగి మంటలను అగ్ని దేవునికి ఆరాధన పరిగణిస్తారు. మనకున్నపీడలన్నీ తొలగిపోయి, మానసిక ఆరోగ్యం, విజయాలను చేకూరుతాయనేది బో గి మంటల పరమార్ధం. బోగి సందర్భంగా ప్రతి ఇంటి ముందు రంగు రంగుల రంగవళ్లులు, గొబ్బెమ్మలతో అలకంకరించారు. ఈ సందర్భంగా చిన్నారులు హరిదాసుల అలంకరణలో పలువురిని ఆకర్షించారు. పిల్లలకు బోగి పండ్లు పోసి పెద్దలు ఆశీర్వదించారు. పిల్లలు ఉత్సాహంగా గడిపారు.

## గిరిజన, గిరిజనేతరుల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తా..



**ఏటూర్‌నాగారం, జనవరి 14, ప్రభాతవార్త:**

గిరిజన, గిరిజనేతరుల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్య క్షులు డా.శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపిగా తనకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, మంత్రి సీతక్కను కోరినట్లు ఆయన తెలిపారు. తాను తెలంగాణ ఉధ్యమంలో చురుకుగా పాల్గొన్న ఉధ్యమ కారుడనని, కేంద్రం సింగరేణి గనులను ప్రైవేటీ కరణ చేయాలనుకున్నప్పుడు కార్మికులతో కలిసి పోరాటం చేసి సింగరేణి గనులను కాపాడుకున్నామని అన్నారు. కేంద్రం రైతులపై తెచ్చిన నల్ల చట్టాలపై ఢిల్లీలో పోరాడి గెలిచామన్నారు. తనకు ఎంపిగా అవకాశమిస్తే బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాట్లకు కృషి చేస్తానని, మేడారం సమ్మక్క, సారలమ్మ జాత రకు జాతీయ హోదా కల్పించడంతో పాటు బీడి కర్మాగారాన్ని తెరిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గాల నుండి గిరిజన కమ్యూనిటీకి చెందిన తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. ప్రజా సేవకే తన జీవితం అంకింత చేస్తాననిఆయన తెలిపారు. జిల్లా నాయకులు ఖలీల్ ఖాన్, వావిలాల చిన్న ఎల్లయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగోదా రంగనాథుల కళ్యాణం



***కల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త***

కల్లూరులోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయం పంచదార పరిశ్రమలో శ్రీనివాస నగర్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ గోదా రంగనాధుల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది భోగి పండుగ రోజున గోదాదేవి కళ్యాణం ఘనంగా భక్తులు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రామాచార్యులు, పరిపాలనాధికారి, ఎస్‌విడి. ప్రసాద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారి శ్రీనివాసరావుకు మాతృవియోగం

***ఖమ్మం కార్పొరేషన్ , జనవరి 14, ప్రభాతవార్త***



ప్రముఖ వ్యాపారి గ్రంధసిరి శ్రీనివాసరావుకు మాతృవియోగం కలిగింది. నాగరత్నం (92) ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆమె గతకొంతకాలంగా అనారోగ్యంతో ఖమ్మంలోని మమతా రోడ్డులోతన నివాసంలో చికిత్స పొందుతున్నారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూనే ఆదివారం తుదిశ్వాస విడిచారు. నాగరత్నం మరణవార్త తెలుసుకున్న పలువురు వ్యాపారులు, రాజకీయనాయకులు, ఆర్యవైశ్యప్రముఖులు, తల్లాడ పట్టణానికి చెందిన పలువురుతో గ్రంధసిరి శ్రీనివాసరావుకు సంబంధాలు ఉండడంతో అధిక సంఖ్యలో తల్లాడకు చెందిన ప్రముఖులు నాగరత్నం మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీనివాసరావు కుటుంబసభ్యులను ఓదార్చారు.

## ముగ్గుల పోటీలకు విశేష స్పందన విజేతలకు బహుమతులు ప్రదానం



***కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:***

కామేపల్లి మండలం బర్లగూడెం, పొన్నెకల్లు గ్రామ పంచాయితీల స్థాయిలో శేఖర్ సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆదివారం బహుమతులను ప్రధానం చేశారు.టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరునాయక్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.ప్రథమ బహుమతిని ధారావత్ కావ్య,ద్వితీయ,తృతీయ బహుమతులను భూక్యా స్రవంతి, కన్సోలేషన్ విజేతలుగా బానోత్ ప్రహరిత, బానోత్ జ్యోష్ణ నిలిచి బహుమతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వీరునాయక్ మాట్లాడుతూ....మహిళల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు సంక్రాంతి సాంస్కృతిని చాటి చెప్పేందుకు శేఖర్ సూపర్ మార్కెట్ ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ మార్కెట్ అధినేత ఇస్లావత్ కేశియా నాయక్, నిర్వాహకులు ఇస్లావత్ రాంబాబు, ఇస్లావత్ శేఖర్‌బాబు, బానోత్ దేవ్‌సింగ్, పద్మ, నిర్మల, ఝాన్సీ, రమేష్, మహేష్, హరీష్, నర్సింహారావు, మోహన్, లక్ష్మణ్‌నాయక్, మున్నానాయక్, ప్రేమ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## రైతు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



***తల్లాడ, జనవరి 14, ప్రభాతవార్త***

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల స్వయం భు శ్రీ వెంకటాచల దేవస్థాన ప్రాంగణం సమీపంలో ఆదివారం రైతు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిధులుగా రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి, మహిళా సంఘం మండల కార్యదర్శి శీలం ఫకీరమ్మలు పాల్గొనగా, పోటీలలో ప్రథమ బహుమతి గెలుచుకున్న గుర్రాల నిఖితకు గ్రామ సర్పంచ్ ఐలూరి లక్ష్మీ చేతుల మీదుగా బహుమతి అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా తన్నీరు కృష్ణవేణి, ముదిగొండ సంధ్యలు వ్యహరించిన ఈ కార్యక్రమంలో కట్టా దర్గయ్య, నిర్మల, దూళ్ళ జనార్ధన్, ఐలూరి రామిరెడ్డి, పామర్తి సత్యం, తెనాలి కృష్ణమ్మ, కట్టా లక్ష్మీ, ఐలూరి రామకృష్ణారెడ్డి, బొగ్గుల లింగారెడ్డి, గుర్రాల గోపాలకృష్ణారెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహా సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు



***తల్లాడ, జనవరి 14, ప్రభాతవార్త***

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తల్లాడ లయన్స్ క్లబ్, విప్రో, సంతూర్ కంపెనీ వారు మండల పరిధిలోని నారాయణపురం రామాలయం ఎదురుగా బజార్‌లో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పరిసర ప్రాంత గ్రామాల మహిళలు పాల్గొని రంగవల్లులను చక్కగా తీర్చిదిద్దారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ కర్నాటి లక్ష్మారెడ్డి, అనుమోలు సర్వేశ్వరరావు, తల్లాడ లయన్స్ క్లబ్ సభ్యులు, తల్లాడ మండల మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దారులు ఆంధ్రా వైపే...

***కల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త***

కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి, చెన్నూరు, వెన్నవల్లి, ఎర్రబోయినపల్లి, రఘునాథగూడెం, ముగ్గు వెంకటాపురం, కొర్లగూడెం, తాళ్లూరు వెంకటాపురం రహదారులు వైపు ఆంధ్రా వెళ్ళే రహదారులన్నీ రద్దీగా ఉన్నాయి. కోడి పందాలు వేసేందుకు పందెం రాయుళ్ళు పందాలలో పాల్గొనేందుకు రద్దీగా ఉన్నాయి. కోడి పందాలు వేసేందుకు పందెం రాయుళ్ళు పందాలలో పాల్గొనేందుకు వాహనాలలో వెళుతున్నారు. మరి కొందరు చూసేందుకు వెళుతున్నారు. మరి కొందరు నగదుతో పందెం కాసేందుకు వెళ్ళారు. పందాలను చూసేందుకు ఉత్సాహంగా పాల్గొనేందుకు యువతీ యువకులు, పెద్దలు పందెం రాయుళ్ళు పరుగులు తీశారు. ఆంధ్రాలోని తిరువూరు సమీపంలో మరియు ఇతర ప్రాంతాలలో కోడి పుంజులను తీసుకుని కోడి పందాలు జరిగే ప్రాంతాలకు వెళ్ళారు. ఈ మూడు రోజుల పాటు వెళ్ళేందుకు రోజు వారిగా వెళ్తున్నారు. ఈ పందాలలో రోజువారీగా లక్షలు చేతులు మారుతున్నట్లు పందెం రాయుళ్ళు చర్చించుకుంటున్నారు.

# ఘనంగా శ్రీగోదాదేవి,రంగనాధస్వామి వారి కళ్యాణోత్సవం



**నేలకొండపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:** ధనురాస మ్మసంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు శ్రీగోదాదేవి,రంగనాధస్వామి వారి కళ్యాణోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత డిసెంబర్ 17వ తేదీ నుంచి ఈ నెల 14వ తేదీ వరకు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు ధనుర్మాస విశేష ఉత్సవాలను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ధనుర్మాసం చివరి రోజైన ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు శ్రీగోదాదేవి,రంగనాధస్వామి వారి కళ్యాణోత్సవం క్రతువును వేదపండితులు చిలకమర్రి స్వామినాధాచార్యులు కన్నుల పండుగగా జరిపించారు. ఈ కళ్యాణోత్సవం జరిపేందుకు పీటల మీద కూర్చున్న వారిలో షరాబు పవన్‌కుమార్, సంధ్యారాణి దంపతులు, గాదె బస్విరెడ్డి, లక్ష్మిప్రసన్న దంపతులు, ఏనుగుల రమేష్‌రెడ్డి,ప్రణీత దంపతులు, ముక్కా రమేష్,సింధు దంపతులు, చీకుల రవీంద్రారెడ్డి, సీతాదేవి దంపతులు, పాకనాటి భాగ్యలక్ష్మిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం కార్యనిర్వాహణాధికారి పి.నారా యణాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ చిలకమర్రి లక్ష్మికళ్యాణి, దేవాలయం అర్చకులు తూపురాణి మధుసూధనాచార్యులు, సహాయ అర్చకులు చిలకమర్రి హేమంత్ ఆచార్యులు, కోవెల ఉదయ్‌కుమార్ ఆచార్యులు, సిబ్బంది చింతేటి కృష్ణ మూర్తి, పగిళ్ళ శ్రీను, తోట సత్యం, భక్తులు పాల్గొన్నారు.




## నెలనెలా వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:** అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు ఉచితంగా నిర్వహించిన నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 95 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 67 మందికి జనరల్ వైద్య సేవలను ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లి అనుదీప్, (ఎండి జనరల్), డాక్టర్ హస్నద్‌బాబా అందచేసారు. అలాగే, 28మంది రోగులకు శరత్ మ్యాక్స్ విజన్ వారు కంటి వైద్య పరీక్షలు చేసారు. ఈ వైద్య శిభిరంలో గామీణ వైద్యులు బండి పుష్పలత, బండారుపల్లి నాగేశ్వరరావు రోగులకు బిపి వైద్య పరీక్షలు చేసారు. స్దానిక ప్రభుత్వ హస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, స్దానిక వసుంధర ఒకేషనల్ నర్సింగ్ విద్యార్దులు రోగులకు మందుల పంపిణీ, రక్త పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, సేవా కమిటి బాధ్యులు కేవి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, డి.నాగేశ్వరరావు, ఏ.కోదండరామారావు, దండా సైదారావు, మంకెనపల్లి నర్సింహరావు, ఎస్‌కే.జమాల్, భవాని, బొడ్డు బాబూరావు, సామాల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుమాధారంలో క్రికెట్ కిట్‌లు పంపిణీ




**నేలకొండపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకుని ఆదివారం చెరువుమాధారం గ్రామం నందు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధేశాలతో పిఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు వారు అందచేసిన క్రికెట్ కిట్‌లను ఆగ్రామ కాంగ్రేస్ నాయకులు క్రికెట్ క్రీడాకారులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం గ్రామ కాంగ్రేస్ నాయకులు కనమర్లపూడి రాము, ఈవూరి శ్రీనివాసరెడ్డి, ఆకుల శేఖర్, కొండ శ్రీను, కళ్ళెం కృష్ణారెడ్డి, తుమ్మ ధనమూర్తి, వాకదాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో ఘనంగా భోగి వేడుకలు



**నేలకొండపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినోత్సవాలలో భాగంగా ఆదివారం నేలకొండపల్లి నందు యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని ఆధ్వర్యంలో యువకులు భోగి మంటలను వేసి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రజలు అందరికి వారు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు సోమనబోయిన సాయినవీన్, అనంతప్రసన్న, అనంత మనోజ్, జెర్రిపోతుల బాబి, వాసు, వెంకటసాయి, చిన్ను, జగదీష్, భరత్, గ్రీష్మంత్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించాలని టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరునాయక్ కోరారు. బంజారా భవన్‌లో టీఎస్‌టీటీఎఫ్ తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.సమావేశంలో టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా బానోత్ ఈరునాయక్,మహబూబాబాద్ వ్యవస్దాపక అధ్యక్షులుగా ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా మాలోత్ శివనాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్ మాట్లాడుతూ.... ఏజన్సీ ప్రాంతంలో జీవో ఎంఎస్ నెంబర్ 3ద్వారా ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు కల్పించాలని, జీవో 317ద్వారా బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ప్రమోషన్లతో కూడిన బదిలీలను ఉపాధ్యాయులకు కల్పించాలని అన్నారు.గత పీఆర్సీలో ఎహెచ్‌ఆర్‌ఎ పెంపు జీవోను విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా భోగ భాగ్యాల భోగి సంబురాలు

**గార్ల, జనవరి14 ప్రభాతవార్త:** కష్టాలను భోగిమంటలలో అహుతై కొత్త ఆశల కిరణాలు ప్రతి ఒక్కరి జీవితాలలో ప్రసరింపజేసే భోగ భాగ్యాలను ఇచ్చే భోగి సంబురాలు ఆదివారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణాల నుండి సొంత గ్రామాలకు చేరుకొగా ఇండ్లల్లో కొత్తఅళ్ళుళ్ళు, కూతుల్లుతో ఉమ్మడి కుటుంబంలా కళకళలాడాయి.

తెల్లవారు జామునే మహిళలు నిద్రలేచి ఇంటి వాకిట్లో రంగు రంగులతో రంగవల్లులు వేసి ముంగిట వేసిన ముగ్గుల్లో గొబ్బేమ్మలు, వరి, సజ్జ, జొన్న, నవధాన్యాలు, రేగిపండ్లు, చిక్కుళ్ళు, పూలతో అలంకరించారు. విష్ణుమూర్తికి ప్రీతిపాప్తమైన రేగిపండ్లు, ముద్దబంతి పూలతో వేనీళ్ళతో తలంటు స్నానాలు ఆచరించి, కొత్తబట్టలు కట్టుకొని ఇంట్లో, తులసీపూదోటలో ప్రదక్షణలు చేస్తు భక్తిగా పూజాకార్యక్రమాలు ముగించుకున్నారు. ఇంటి ముంగిటకు డూడూ బసవన్నలు విన్యాసాలు, గంగిరెద్దులతో అమ్మ, అయ్యవారలకు దండాలు పెట్టమంటు ప్రదర్శనలతో వాడవాడలు సందడిచేశాయి.

స్థానిక లక్ష్మీనారాయణ స్వామి, వెంకటేశ్వరస్వామి ఆలయాలలో స్వామివారలను దర్శించుకొని పూజలు నిర్వహించి, వైభవంగా నిర్వహించిన గోదారంగనాథుల కళ్యాణంలో పాల్గొని తిలకించారు. ఇంట్లో చేసిన పిండివంటకాలతో భోగిపర్వధినాన్ని సంబురంగా జరుపుకున్నారు.



## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత



**నేలకొండపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినోత్సవంను పురస్కరించుకుని జిఎన్‌కే డవలపర్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఆరెగూడెం గ్రామం నందు మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతమైనాయి. ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలు మార్తి వినేంద్ర, మూగల సుజాత, దొనకొండ తేజశ్రీలకు టైలరింగ్ మిషన్, గ్రైండర్, మిక్సీలను బహుమతులను అందుకున్నారు. అలాగే, మరి కొందురు మహిళలకు కన్సోలేషన్ బహుమతులను అందచేసారు. విజేతలకు బహుమతులను నేలకొండపల్లి ఎస్సై బి.సతీష్, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, ఆరెగూడెం గ్రామ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ, ఉపసర్పంచ్ వడ్డే యుగంధర్ అందచేసారు. ఈ కార్యక్రమంలో నేస్తం యూత్ ప్రతినిధులు గొలుసు ఆంజనేయులు, ఆరెగూడెం గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# వయసొచ్చాక పామాయిల్ గెలలు ఫెయిలయ్యాయి

**వరి పొల ప్రభావం అధికంగా ఉంది**
**మామిడి తోట నీడ కూడా తోడయింది**
**నపుంసక లక్షణాలు వాస్తవమే**
**నారాయణపురం తోటల్లో శాస్త్రవేత్తల అధ్యయనం**



సత్తుపల్లి-ప్రభాతవార్త

సత్తుపల్లి మండలం నారాయణపురం పామాయిల్ తోటల్లో ఆఫ్‌ప్లాంట్స్ కల్లోల నేపథ్యంలో ఆయిల్‌ఫెడ్ శాస్త్రవేత్తలు ఆదివారం అత్యవసరంగా పర్యటించారు. పుచ్చకాయల సోమిరెడ్డి గార్డెన్‌లో అధ్యయనం చేశారు. నాటిన 700 మొక్కల్లో ఏకంగా 500 కిపైగా ఆరేళ్ళ వయసొచ్చాక నపుంసక లక్షణాలు కనిపించడం, గుప్పెడు పామాయల్ పండ్లు కూడా లేకపోవడం వంటి అనర్ధంతో నానా గందరగోళం ఏర్పడిన విషయం తెలిసిందే. కాగా తాజా శాస్త్రీయ ఎవాల్యూషన్ వివరాలను సంబంధిత అధికారులు పత్రికలకు విడుదల చేశారు. అందులో వారి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి. ఓ 60 మొక్కలు ఎదుగుదల లోపంతో సతమతమవుతున్నాయి. ఇందులోనే కొన్ని మొక్కల్లో వయసొచ్చాక కూడా పామాయిల్ గెలలు రాకుండా జన్యుపర వైఫల్యం కనిపించింది. ఈ క్షేత్రం ఇంతకు మునుపు "వరిపొలం కాబట్టి" పొలం గట్లను చదును చేయకపోవడం కూడా అనర్ధానికి కారణంగా కనిపిస్తున్నది. అంటే గట్టుపక్కన వద్ద మొక్కలు ఎదుగుదల లేకుండా పోయాయన్నమాట. ఇంకొన్ని మొక్కలు మామిడితోటల్లో నాటినందున నీడబారి వాటి ఎదుగుదలకు విఘాతం ఏర్పడింది. "రంటో" అని పిలవబడే మొక్కలు నాలుగేళ్ళ వయసు నిండినా ఫలసాయం ఇవ్వకుండా ఎందుకూ పనికిరాకుండా పోయాయి. అలాంటివాటిని కూడా కొన్నింటిని గుర్తించాం. స్ప్రింక్లర్ల వల్ల నీరు మానులో చేరుకుని అక్కడ ఫంగస్ పేరుకుని కాండం కుళ్ళ తెగులయింది. అంతేకాదు పశువులు తోటంతా విచ్చలవిడిగా తిరగడం మూలంగా "కొమ్ముపురుగు" వినాశనం. ఈవిధంగా ఇందులో అంతా విషాదమే. ఒక్క మంచి మాటకూడా లేదు. జన్యులోపమున్న మొక్కలను తొలగించేస్తే.,ఫెడరేషన్ నర్సరీ మంచి మొక్కలు సమకూరుస్తుంది. తత్తిమా చెట్లు మంచి ఫలసాయాన్ని ఇవ్వడానికి శాస్త్రీయ మార్గాన్ని చూపిస్తాం. ఇది ఆ నిపుణులు తేల్చిన అంశాలు. స్థానిక రైతులు కూడా ఈయన వెంట పాల్గొన్నారు. ఇంతకీ స్థూలంగా వీరు చెప్పిందేమంటే "నపుంసకత్వం" వాస్తవమన్నారు. ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో ఆఫ్‌ప్లాంట్స్ ఎందుకు వచ్చాయి ? అసలు ఏం జరిగింది ? ఇలా ఇంకెందరు బాధితులు వెలుగులోకి వస్తారు ? అనే అంశాలమీద కూడా ఆయిల్‌ఫెడ్ సంయమనంతో పరిశీలించాలి. ఇంత పెద్ద వ్యవస్థలో ఎక్కడో ఏదో లోపం జరుగకుండా ఉండదు. అది సహజం. అంతమాత్రాన నిజాయితీగా లోపాలను పోస్ట్‌మార్టం చేసుకుంటే ఇందులో నామూషీ ఏమీ ఉండదు. ప్రతీమనిషీ ప్రతీరోజూ తన నిన్నటి నడతను సరిదిద్దుకుంటూ పోతుంటాడు. ఇది నిరంతర ప్రక్రియ. కాబట్టి సమస్యని సమస్యగా చూస్తూ సరిదిద్దుకోవడం ఫెడరేషన్ పెద్దరికంమీద ఆధారపడి ఉంటుంది. ఎదురవుతున్న సమస్యలనుంచి తప్పించుకునే వితండ వాద ప్రాక్టీసెస్ ఎవరికీ మంచిది కాదు.



## పర్ణశాలలో శ్రీగోదారంగనాయక స్వామి వారి కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం నందు ధనుర్మాస వ్రత మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం భోగి పండుగ రోజు పర్ణశాల సీతారామచంద్రస్వామి సమక్షంలో శ్రీగోదారంగ నాయకస్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ క్రతువు విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యాత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవేతధారణ, స్వామి వారి, అమ్మవారి ప్రవరలు, మంగళాష్టకాలు, మహాసంకల్పం, జీలకర్ర బెల్లం, మాంగళ్యపూజ, పూజాధారణ, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను ఆలయ పురోహితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు శ్రీగోదారంగనాయక స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు విశేష ప్రసాద నివేదన మధ్యాహ్నం ఆరాదన, ఆరగింపు, స్వామి వారి దర్శనం, తీర్థప్రసాదాల వితరణ, తదితర కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అర్చకులు కిషోర్‌కుమార్‌కుమార్ ఆచార్యులు, ఏఈవో శ్రావణ్‌కుమార్, సూపరింటెండెంట్ కత్తి శ్రీనివాస్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సంతోషంగా పండుగను జరుపుకోవాలి





**- ధనలక్ష్మి జువెలరీ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు**
**- స్వీట్లు పంపిణీ చేసిన యజమాని రాము**

పాల్వంచ, జనవరి 14 - ప్రభాతవార్త:

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, కుటుంబ సమేతంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ధనలక్ష్మి జువెలరీ అధినేత రాము ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం భోగి సందర్భంగా పాల్వంచ పట్టణంలోని ధనలక్ష్మీ జువెలరీ షాపు ఎదుట వేడుకలు నిర్వహించుకున్నారు. తనకు చేతనైన సహాయం చేస్తూ ప్రజలకు తనకు తోచినది అందిస్తున్నారు. పట్టణంలో ఉన్న నిరుపేదలకు స్వయంగా తన కుటుంబ సభ్యులతో కలిసి స్వీట్లు పంపిణీ చేశారు. తమతో పాటు తమకు తెలిసిన వారు కూడా పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ప్రతీసారి తమవంతు సాయంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని ఆయన చెప్పారు. ఎవరైనా సరే ఎంత సంపాదించామన్నది కాదు కానీ తాము సంపాదించిన దానిలో ఎంతోకొంత పేదల కోసం ఖర్చుపెట్టామన్నదే లెక్కకు వస్తుందని, నిరుపేదలకు సాయం చేయడం లోనే అసలైన తృప్తి, సంతృప్తి దాగి ఉందని అన్నారు. అనంతరం ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, షాపులో పనిచేస్తున్న సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:

జిల్లా ప్రజలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్ధిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలు, భోగభాగ్యాలతో, సుఖసంతోషాలతో పాడిపంటలతో ఆనందంగా జీవించాలని చెప్పారు. వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధిని సాధించాలని వారు ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు

కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:



జిల్లా ప్రజలకు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు భోగభాగానయలతో, సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి ప్రతీ కుటుంబంలో నూతన కాంతులు నింపాలని, ప్రతీ ఇంటా భోగభాగ్యాలను నింపాలని, ఇంటిల్లిపాది పండుగను ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని చెప్పారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి రద్దు

కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:

సోమవారం సంక్రాంతి పండుగ ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. సెలవు కాబట్టి అధికారులు అందుబాటులో ఉండని కారణంగా ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని తెలిపారు.

## అందరికి మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:



ఏజెన్సీ ఏరియాలలోని మండలాలు, గిరిజన గ్రామాలలో పనిచేయుచున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, ఏజెన్సీ ఏరియా ఆదివాసీ గిరిజన కుటుంబాలకు, విద్యార్థులకు, ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులకు, సిబ్బందికి భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అందరూ సుఖసంతోషాలు, భోగభాగ్యాలతో విలసిల్లాలని, పంటలు సమృద్ధిగా పండి రెట్టించిన ఉత్సాహంతో గిరిజన రైతులు పండుగలు జరుపుకోవడంతో, అద్భుతమైన, సంతోషమైన ప్రగతిని ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. మకర సంక్రాంతి, కనుమ పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి, వారసత్వానికి ప్రతీకలని, సాంప్రదాయమైన సంక్రాంతి ఉత్సవాలు, అన్ని వర్గాల గిరిజన కుటుంబాల మధ్య బంధాన్ని పెంచుతాయని అన్నారు. ఇలాంటి శుభ సందర్భంలో ప్రేమ, వాత్సల్యం, స్నేహం, సహోదరత్వం వంటి ఆలోచనలు కలగాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఇంట భోగభాగ్యాలను నింపాలని ఇంటిల్లిపాది పండుగను ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.

## పండుగ సందర్భంగా గిరిజన దర్బారు రద్దు

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:

సోమవారం మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున ఐటీడీఏలోని గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. సెలవు కాబట్టి ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా ఆదివాసీ గిరిజన ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఐటీడీఏ కార్యాలయంకు రావద్దని ఆయన తెలిపారు.